ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 27, జూన్ 2025 16 పేజీలు


2వ పేజీలో...

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

# ఏసీబీ సోదాలు

**లావాదేవీలు సక్రమంగా నిర్వహించలేదు**

**ప్రైవేటు వ్యక్తుల గుర్తింపు**

**ఫోన్ పే ల ద్వారా నగదు బదిలీ గుర్తింపు**

**ఏసీబీ డిఎస్పి రమేష్**

బూర్గంపహాడ్ ,జూన్ 27, ప్రభాతవార్త:
బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డిఎస్పి

## ఆదర్శ మండలంగా రఘునాథపాలెంను తీర్చిదిద్దుతాం

**రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి**

**పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి తుమ్మల**


2వ పేజీలో...



2 లో..

# నాటి ఎమర్జెన్సీ చీకటి అధ్యాయం

**రాజ్యాంగాన్ని చెరబట్టిన కాంగ్రెస్**

**ఒక్క బీజేపీ మాత్రమే దేశాన్ని సంరక్షించగలదు"...**

**ప్రజలకు ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇండ్లు కార్యకర్తలు ఇస్తున్నారు ..**

**మీడియా సమావేశంలో బిజెపి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్**

ఖమ్మం బ్యూరో,జూన్ 26, ప్రభాతవార్త:
"చరిత్ర లేకుండా వర్తమానం ఉండదు. వర్తమానం లేకుండా భవిష్యత్తు ఉండదు" అని పదునైన పదాలతో కాంగ్రెస్ పార్టీని విమర్శించిన మల్కాజిగిరి ఎంపీ, బీజేపీ జాతీయ నాయకుడు ఈటెల రాజేందర్. ఖమ్మం లో జరిగిన 'సంవిధాన్ హత్య దినం' కార్యక్రమంలో తన ప్రసంగం ద్వారా సెంటర్ ఆఫ్ గ్రావిటీగా నిలిచారు.ఖమ్మంలోని







# నాటి ఎమర్జెన్సీ చీకటి అధ్యాయం

(మొదటి పేజీ తరువాయి..)

మినర్వా గ్రాండ్ హోటల్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 197577 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యాన్ని చంపేసిన చీకటి అధ్యాయంగా చరిత్రలో నిలిచిపోయింది. నేడు అదే పార్టీ రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతూ దానిపై ప్రేమనటిస్తోంది. కానీ ప్రజాస్వామ్యాన్ని తొక్కినది వారే, అంబేద్కర్ ని అవమానించినది వారే" అన్నారు. కాంగ్రెస్ పాలనలో పత్రికా స్వేచ్ఛ ఖూనీ చేయబడిందని, అభిప్రాయ స్వేచ్ఛ కొట్టేసిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కాంగ్రెస్ మంత్రివర్గం నుండి తొలగించిందంటే ఆ పార్టీ రాజ్యాంగాన్ని ఎట్లా గౌరవిస్తుందని చెప్పగలరు? ఆయనను ఎన్నికల్లో ఓడించిన నాయకుడు నెహ్రూనే" అని అన్నారు. ఆ పార్టీ రాజ్యాంగ బద్ధత పట్ల ఉండే అబద్ధపు ప్రేమను ఈటెల ఆవిష్కరించారు. "రాహుల్ గాంధీ మాటలు ఒకలా, చర్యలు మరోలా ఉంటాయి. బీసీ, ఎస్టీ ముఖ్యమంత్రుల గురించి మాటలు చెబుతారు, కానీ ఆ వర్గాలకు ఒక్కరినీ ముఖ్యమంత్రిగా చేసే దమ్ము లేదు. కాంగ్రెస్ గెలవడానికి వాగ్దానాలు చేస్తుంది. అధికారంలోకి వచ్చాక వాటిని మర్చిపోతుంది" అన్నారు. తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 66 హామీలు ఎటెన్నయ్యాయంటూ ప్రజలకు వేదుకల నెపంతో మోసం చేస్తున్నారని ఆరోపించారు. "పేదల బలిపశువుల్లా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం మాట్లాడుతుంది గానీ, అభివృద్ధి గురించి ఆలోచించదు" అన్నారు. భారతీయ జనతా పార్టీ మాత్రం నిజమైన ప్రజాస్వామిక ధ్యేయాలతో ముందుకెళ్తోందని, దేశానికి మొట్టమొదటి ఓబీసీ ప్రధానమంత్రిని ఇచ్చింది. ఆ తర్వాత దళితుడైన కోవింద్ ని రాష్ట్రపతిగా నియమించింది. ఇప్పుడు ఆదివాసీ బిడ్డ అయిన ద్రౌపది ముర్ము గారిని రాష్ట్రపతిగా చేసింది. ఈ ముగ్గురు నాయకులు నరేంద్ర మోదీ గారి ప్రజా సంకల్పానికి నిదర్శనమని తెలిపారు. ఇంటిగలల పథకాలపై కూడా విమర్శలు వెల్లువెత్తాయి. "కేంద్రం 3 లక్షల ఇండ్లకు నిధులు ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం లక్షన్నర ఇండ్లు కూడా కట్టలేదు. ఖచ్చితంగా పేదలకు ఇవ్వాల్సిన ఇండ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించారు. ఇది వారిదేం జాగీరు కాదు" అని హెచ్చరించారు. "ఖమ్మం జర్నలిస్టులకు ఆనాటి ప్రభుత్వం 23 ఎకరాల స్థలం కేటాయించినా అమలు కాలేదు. ఇప్పటికైనా జర్నలిస్టులకు 100-120 గజాల స్థలంలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలి. ఇది వారి ప్రాధాన్యత గల హక్కు" అని అన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, నాయకులు తాండ వినోద్ రావు, నున్నా రవి కుమార్, దేవకీ వాసుదేవరావు, గెంగూర వెంకటేశ్వర్లు, సన్నీ ఉదయ ప్రతాప్, ఇవి రమేష్, పుల్లారావు యాదవ్, గెంటేల విద్యాసాగర్, దొంగలు సత్యనారాయణ, విజయరాజు, శ్యామ్ రాథోడ్, తడువునూరి రవీందర్, నెల్లూరు బెనర్జీ, సుదర్శన్ మిశ్రా, తదితరులు పాల్గొన్నారు.




# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

(మొదటి పేజీ తరువాయి..)



వై రమేష్ తన సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించారు. సోదాలు అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ సోదాలలో డాక్యుమెంట్లకు సంబంధించి లావాదేవీలు సక్రమంగా నిర్వహించడం లేదని గుర్తించామన్నారు. పలువురు ప్రైవేట్ వ్యక్తులు అనధికారికంగా కార్యాలయంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. ఫోన్ పే ల ద్వారా నగదు బదిలీ అయినట్లు వెల్లడించారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తదుపరి చర్యల నిమిత్తం ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఏసీబీ ఏ విధంగా స్పందిస్తుందో మీరు చూస్తూనే ఉన్నారని ఎవరైనా చట్టబద్ధంగా చేసే పనులలో ప్రభుత్వ అధికారులు లంచం అడిగిన తమ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కి సమాచారం అందించాలని కోరారు. తమకు సమాచారం అందించటం ద్వారా తమ పని పూర్తి కాదేమో అనే అపోహ వద్దని మీ పని చట్టబద్ధంగా ఉంటే ఆ పని పూర్తి చేయిస్తామని అన్నారు.

# ఆదర్శ మండలంగా రఘునాథపాలెంను తీర్చిదిద్దుతాం

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**రఘునాథపాలెం జూన్ 26 ప్రభాత వార్త**

రఘునాథపాలెం మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం రఘునాథపాలెం మండలం పుటాని తండాలో ఎస్టీ.ఎస్.డి.ఎఫ్. నిధులు 20 లక్షలతో, అలాగే సూర్య తండాలో 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ . .. గ్రామ పంచాయతీ భవనం వరకు విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన విద్యుత్ పోల్స్ వేయాలని అన్నారు. జీపీ భవనానికి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని, స్టోర్ రూమ్ తొలగించి సమావేశ మందిరం గది విస్తీర్ణం పెంచాలని మంత్రి సూచించారు. జీపీ భవనంలో ఒక రూం ప్రత్యేకంగా రీడింగ్ రూం క్రింద కేటాయించాలని అన్నారు. రఘునాథపాలెం మండలం ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని, తండాలలో పూర్తి స్థాయిలో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని, పొలాలకు వెళ్లేందుకు కనీసం మట్టి రోడ్లు అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు. రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు విస్తరించాలని, అంతర్ పంటల క్రింద కూరగాయలను సాగు చేయవచ్చని అన్నారు. రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ విద్యా సంస్థ, సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతున్నాయని, అవసరమైతే గిరిజనులకు మరో పాఠశాల తీసుకొని వచ్చి పిల్లలందరు చదువుకునేలా చూస్తామని అన్నారు. మన కుటుంబంలో ఒక వ్యక్తి బాగా చదువుకొని బాగుపడితే మనం పేదరికం నుంచి బయటకు వస్తామని మంత్రి తెలిపారు. పిల్లలకు అవసరమైన విద్యా అవకాశాలను స్థానికంగా అందుబాటులో తీసుకుని వస్తున్నామని అన్నారు. మంచుకొండలో రైతు బజార్ ఏర్పాటు చేశామని, కూరగాయలు చెడిపోకుండా ఉండేందుకు అవసరమైతే ఏసి వాహనాలు సబ్సిడీపై అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. పెండింగ్ పనులను ఒక్కొక్కటిగా చేస్తున్నామని అన్నారు. 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా క్రింద రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి రూపం గ్రామ పంచాయతీ భవనం అని, దీనిని పూర్తి చేసుకున్న గ్రామస్థులకు అభినందనలు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ భవనం పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, ఇక్కడ ఒక గదిని గ్రంథాలయం లాగా ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైన పుస్తకాలను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. వానాకాలం వచ్చిన నేపథ్యంలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు వ్యాప్తి జరగకుండా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పుటానితండా గ్రామంలో 9 మంది, సూర్య తండా గ్రామంలో 10 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ఆత్మ చైర్మన్ వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ నాయకులు దీప్లా నాయక్ ప్రజా ప్రతినిధులు, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగట్లో ప్రభుత్వ పుస్తకాలు?

## కిరాణా షాప్‌లో బహిరంగంగా విక్రయాలు

## చోద్యం చూస్తున్న మండల విద్యాశావిద్యాశాఖ!

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

**చంద్రుగొండ, ప్రభాతవార్త**

అంగట్లో కూరగాయలు అమ్మినంత ఈజీగా మండల కేంద్రంలోనే ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న నోట్ బుక్స్‌ను అవలీలగా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న ఘటన మండల కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. మండల విద్యాశాఖ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఓ కిరాణా దుకాణంలో అమ్మకాలు జరగటం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించి బడిబాట అనే కార్యక్రమం ద్వారా బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించేలా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వంనుండి అన్ని వసతులు కల్పిస్తూ విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్ పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం అన్ని






వసతులు కల్పిస్తూ ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలకు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి విద్యార్థులకు ప్రభుత్వం పాఠ్య పుస్తకాలతో పాటు నోట్ బుక్స్‌ను అందిస్తుంటే కొందరు ఉపాధ్యాయులు విద్యార్థుల నోటికాడి కూడును లాక్కుంటున్నట్లుగా ఉచితంగా అందిస్తున్న నోట్ బుక్స్‌ని విద్యార్థులకు అందించకుండా విద్య బోధలు నేర్పించవలసిన ఉపాధ్యాయులే పాఠశాలలకు తరలించే క్రమంలోనే అంగట్లో అమ్మేస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. అదేదో మారుమూల గ్రామం లో జరిగింది అనుకుంటే పొరపాటు పడినట్లే సాక్షాత్తూ మండల కేంద్రం మరి...

మండల విద్యాశాఖ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే జాతీయ రహదారిపై పెట్రోల్ బంక్ పరిసరాల ప్రాంతంలో ఓ కిరాణా దుకాణంలో కొన్ని రోజుల నుండి తనకు నమ్మకం కలిగిన వారికి మాత్రమే పది రూపాయలకే ఒక్కో నోట్ బుక్ బహిరంగంగా అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

ఇక్కడే కాకుండా మండలంలో మరికొన్ని గ్రామాలలో కూడా కొందరు ఉపాధ్యాయులు ఈ ఘనకార్యాలు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇవేకాక గత సంవత్సరం మండలంలో పాఠశాలలకు ప్రభుత్వం నుండి విద్యార్థులకు ఆడుకునేందుకు వచ్చిన మెటీరియల్ కొనకుండానే బిల్లులు డ్రా చేసినట్లు సమాచారం.

జిల్లా అధికారులు స్పందించి మండలం విద్యాశాఖలో జరుగుతున్న ఘటనలపై ప్రత్యేక దృష్టి సారించి వారిపై శాఖ బరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుచున్నారు.

ఇదే విషయంపై వివరణ కోసం మండల విద్యాశాఖ అధికారికి ఫోన్ చేస్తే స్పందన లేదు అదే విధంగా జిల్లా విద్యాశాఖ చేసిన స్పందన లేదు

# ఏది నిజం..!!

- ఆ రోజు అలా... ఈ రోజు ఇలా...!!
- అక్రమ అరెస్టులు చేయలేదని చెప్తున్న పోలీసులు
- గంజాయి తాగింది ఎంత మంది...?
- ఉన్నతాధికారుల మెప్పుకోసమే ఇదంతా చేస్తున్నారా.?
- తమ పిల్లలను కావాలనే కేసులో ఇరికిస్తున్నారు...
- ఒప్పుకోకపోతే ఎన్‌కౌంటర్ చేస్తామంటూ బెదిరింపులు...
- పోలీసుల తీరుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు...




**పాల్వంచ క్రైం, జూన్ 26 - ప్రభాతవార్త:** "అచ్చం సినిమా చూసినట్లుగానే అనిపిస్తుంది.. ఈ గంజాయి కేసు గురించి విన్నవారికి... ఎందుకంటే అసలు గంజాయి కేసులో ఎవరూ దొరకలేదు... అయినా కానీ కావాలనే అత్యుత్సాహంతో, లేదా ఉన్నతాధికారుల మెప్పు పొందాలనే ఆలోచనతో ఏమో తెలియదు కానీ సదరు పోలీస్ అధికారి మాత్రం లేని విషయాన్ని, జరగని దాన్ని జరిగినట్లుగా చిత్రీకరించారా.? ఓ సినిమా స్టైల్‌లో కథ మొత్తం రచించారు. గంజాయి వీళ్లే విక్రయిస్తున్నారు..అంటూ నమ్మబలికించారు. ఇంట్లో ఉన్న యువకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించుకొని గంజాయి విక్రయిస్తున్నట్లు ఒప్పుకోవాలని బలవంతం చేశారు.. తీరా ఒప్పుకోకపోవడంతో తమ ప్రతాపం చూపారు... ఆ తర్వాత అడవిలోకి తీసుకెళ్లి వారి ముందు గంజాయి ప్యాకెట్లు ఉంచి ఇది చేసింది మీరే అని ఒప్పుకోకపోతే ఎన్‌కౌంటర్ చేస్తామని బెదిరించారు... ఇదే విషయాలను సదరు యువకులు జడ్జి ఎదుట కూడా తమను బలవంతం పెట్టడం వల్లనే ఒప్పుకోవాల్సి వస్తుందని చెప్పుకొచ్చినట్లు తెలుస్తోంది..."



పాల్వంచలో గంజాయి కేసునకు సంబంధించి ఏది వాస్తవమో... ఏది అబద్ధమో తెలియడం లేదంటూ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు... రెండు రోజుల క్రితం ముగ్గురు వ్యక్తులు, ఇద్దరు మైనర్లు గంజాయి సేవిస్తుండగా పట్టుకున్నామని పోలీసులు ప్రకటన జారీ చేస్తే.. తాజాగా గురువారం మాత్రం ఇద్దరు మైనర్లు మాత్రమే గంజాయి సేవిస్తున్నారు.. విక్రయించిన ముగ్గురు వ్యక్తులను కూడా అదుపులోకి తీసుకున్నామని ప్రతికలకు విడుదల చేసిన ప్రకటనతో బాధితుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అసలు అక్కడేం జరిగింది. నిజంగా వారు గంజాయి సేవిస్తున్నారా... లేదా పోలీసులే ఈ విధంగా చిత్రీకరిస్తున్నారా అనే విషయం మాత్రం తెలియడం లేదంటూ పలువురు చర్చించుకుంటున్నారు. అయితే ఈ కేసులో పోలీసులు అమాయకులని అక్రమంగా అరెస్ట్ చేయలేదని, పోలీసులపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, తాము నింధితుల నుంచి నిజంగానే గంజాయిని సీజ్ చేశామని చెప్పుకొస్తున్నారు. ఇదే విషయంపై బాధిత తల్లిదండ్రులు మాత్రం ఇదంతా కావాలనే పోలీసులు కల్పిస్తున్న కట్టు కథ అని, తమ పిల్లలను కావాలనే ఈ కేసులో ఇరికించాలని చూస్తున్నారని ఆరోపిస్తున్నారు.

## - ఆ రోజు అలా... ఈ రోజు ఇలా...!!

పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌కు సోమవారం సదరు యువకులను పిలిపించుకున్నారు.. మంగళవారం రాత్రి మైనర్లు గంజాయి సేవిస్తుండగా పట్టుకున్నాం... వారి ద్వారా ఆధారాలు సేకరించి వారికి గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని సదరు ఎస్సై చెప్పడంతో అందరూ అవాక్కయ్యారు.. ముందు రోజు స్టేషన్‌కు పిలిపించారు.. తర్వాత రోజు రాత్రి ఎలా పట్టుబడతారు...? అంటూ పట్టణ ప్రజలు, తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అయితే మంగళవారం రాత్రి ఐదుగురిని పట్టుకున్నాం.. వీరంతా గంజాయి సేవిస్తుండగా దొరికిపోయారంటూ ఓ పత్రికలో పోలీసులు ప్రకటన జారీ చేస్తే... ఇప్పుడు మాత్రం కేవలం ఇద్దరు మైనర్లే గంజాయి తాగుతుండగా పట్టుబడ్డారు, ముగ్గురు వారికి విక్రయిస్తున్న వారని గుర్తించి పట్టుకున్నాం... వీరిని జడ్జి ఎదుట హాజరుపర్చామని చెప్పడం వెనుక అసలు వాస్తవం ఏంటని పలువురు నిలదీస్తున్నారు. అయితే వీరే కాకుండా మరో ముగ్గురు నలుగురు వీరికి సహకరిస్తున్నారని, వారంతా పరారీలో ఉన్నారంటూ చెప్పుకురావడం వెనుక ఏది నిజం.. ఏది అబద్ధం అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## - అక్రమ అరెస్టులు చేయలేదని చెప్తున్న పోలీసులు

అధికారం చేతిలో ఉంటే మనం చెప్పినట్లే అన్నీ జరుగుతున్నాయి... మనకు తోచినట్లుగా రాసుకొని అక్కడ జరగని విషయాలు జరిగాయని ఉన్నతాధికారులకు నమ్మించి వారి నుంచి ప్రశంసలు అందుకోవచ్చని ఆలోచించాడో ఏమో తెలియదు కానీ పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఈ నాలుగు రోజుల్లో జరిగిన విషయం మాత్రం ఇప్పుడు చర్చనీయాంశమైంది. పిల్లల తల్లిదండ్రులు మాత్రం సోమవారం తమ పిల్లలను పోలీస్ స్టేషన్‌కు పిలిపించుకొని చేయని తప్పుని ఒప్పుకొమ్మని చెప్పారని, ఇప్పుడు మా పిల్లలే చేశారని, వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని చెప్తున్నారంటూ వారు గగ్గోలు పెడుతున్నారు. ఏ తప్పు చేయని తమ పిల్లల భవిష్యత్తుతో పోలీసులు ఎందుకిలా ఆడుకుంటున్నారంటూ పోలీసులను నిలదీస్తున్నారు., అయితే పోలీసులు మాత్రం తాము నిజంగానే దాడి చేసి పట్టుకున్నామని, అక్రమ అరెస్టులు చేయలేదని చెప్పడంలో ఏది నిజమో ఉన్నతాధికారులే నిగ్గు తేల్చాలంటూ ప్రజలు చెప్తున్నారు.

## - ఉన్నతాధికారుల మెప్పుకోసమే ఇదంతా చేస్తున్నారా.?

తన పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాగైనా గంజాయి కేసునమోదు చేసి ఉన్నతాధికారుల వద్ద నుంచి మెప్పు పొందాలని అనుకున్నాడో ఏమో తెలియని సదరు పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదంతా దేని కోసం... అసలు ఎందుకు ఇలా చేస్తున్నాడంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ముందురోజు ఉదయం వసీం ఇంటికి కానిస్టేబుల్ వచ్చాడు. దీంతో భయాందోళనకు గురైన వసీం తల్లి జుబేదా తన సహోదరుడు అయిన ఉద్యమకారుడు రషీద్‌కు ఫోన్ చేశారు. తమ ఇంటికి కానిస్టేబుల్ వచ్చాడని తెలిపారు. దీంతో ఉద్యమకారుడు రషీద్ ఫోన్‌లో సదరు కానిస్టేబుల్‌తో మాట్లాడుతూ..."మాకు లిస్టు ఇచ్చారు.. లిస్టు ప్రకారమే పిలవమని చెప్పారు. అందుకే తీసుకెళ్తున్నాం.. మేమైతే ఇప్పుడే స్టేషన్‌కు తీసుకెళ్తున్నాం.. సార్‌తో ఒక మాట చెప్పండి.. వసీమ్, సమీర్‌లను తీసుకెళ్తున్నాం.. మీరు సార్‌తో చెప్తే తర్వాత పంపించేస్తాం..." అని ఆడియో విడుదల ద్వారా బయట పడింది. అయితే అసలు నిజం ఏంటో ఉన్నతాధికారులు నిగ్గు తేల్చాల్సి ఉంది.

## - తమ పిల్లలను కావాలనే కేసులో ఇరికిస్తున్నారు...

పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో పాల్వంచకు చెందిన జుబేదా అనే మహిళ విలేఖరులతో మాట్లాడారు. తనకు ఇద్దరు పిల్లలు వసీమ్, సమీర్‌లు ఉన్నారని, సోమవారం ఉదయం సుమారు 10.30 గంటల నుంచి 11 గంటల సమయంలో పాల్వంచ ఎస్సై సుమన్ కానిస్టేబుల్‌ను పంపించి ఎస్సై పిలుస్తున్నారని, పడుకొని ఉన్న నా పెద్దబ్బాయి వసీమ్‌ని తీసుకెళ్లడం జరిగింది. నేను అడుగగా ఏదో ఫోన్ విషయం గురించి మాట్లాడాలని తీసుకెళ్లి గంజాయి కేసులో అక్రమంగా ఇరికించి నా పెద్ద కొడుకు, చిన్న కొడుకుని చితక బాదారు. దీనివల్ల తల పగిలింది. కడుపులో పిడిగుద్దులు గుద్ది గంజాయి కేసులో అక్రమంగా ఇరికించడం జరిగింది. నేను పోయి అడుగగా నాతో దురుసుగా ప్రవర్తించి నన్ను కించపర్చి బయటికి పంపించడం జరిగింది. కిన్నెరసాని అడవుల్లో తీసుకెళ్లి 1.750 కేజీల గంజాయి ముందుపెట్టి మరీ ఇది ఒప్పుకోకపోతే ఎన్‌కౌంటర్ చేస్తామని ఎస్సై సుమన్ బెదిరించారు. మూడు రోజుల తర్వాత రిమాండ్ చేసి జడ్జి ముందు ప్రవేశపెట్టారు. బెదిరించిన దాని గురించి వాంగ్మూలం ఇవ్వడం జరిగింది. తనకు, తన పిల్లలకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## - పోలీసులు ఏం చెప్తున్నారంటే...

24/06/2025 మంగళవారం రాత్రి సమయంలో పాల్వంచ పట్టణ పరిధిలోని చింతల చెరువు లో గల పొదల వద్ద గంజాయి తాగుతున్న ఇద్దరు మైనర్లను పెట్రోల్లింగ్ నిర్వహిస్తున్న పాల్వంచ పోలీసు వారు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి గంజాయి సీజ్ చేసి, సాంకేతిక ఆధారాల ఆధారంగా దర్యాప్తు చేసి వారికి గంజాయి అమ్మిన మరో ముగ్గురు వ్యక్తులు ఏ1) షేక్ వసీం, ఏ2) సయ్యద్ సాజిద్ పాషా, ఏ3) షేక్ సమీర్‌లను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. నిందితుల నుండి స్వాధీన పరుచుకున్న మొత్తం 1.570 కేజీల గంజాయి, సాంకేతిక ఆధారాలతో సహా 25/06/2025 రోజున జుడిషియల్ రిమాండ్ నిమిత్తము కోర్ట్ లో హాజరు పరచగా, కోర్ట్ 14 రోజుల రిమాండ్ విధించనైనది. ఈ కేసులో నిందితులకు గంజాయి సరఫరాకి సహకరించిన కొంతమంది షేక్ యాకుబ్ పాషా, కంపాటి కమల్, అన్వర్, శేషు, పూల హేమంత్‌లు పరారీలో ఉన్నారు. ఈ కేసులో పోలీసులు అమాయకులని అక్రమంగా అరెస్ట్ చేసారని కొంత మంది పోలీసులపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు కాని, నిందితుల నుండి సీజ్ చేసిన గంజాయి, నిందితులు గంజాయి వ్యాపారం చేసినట్లు నిరూపించే సాంకేతిక ఆధారాలతో సహ కోర్టులో హాజరు పరచడం జరిగింది. కావున ఇందులో ఎలాంటి అక్రమ అరెస్ట్‌లు జరగలేదు.

## నేరాలు-దారుణాలు

# గంజాయి పట్టివేత

- ఆరుగురిపై కేసు నమోదు
- రూ.13లక్షల విలువగల గంజాయి, టయోటా ఫార్చునర్ వాహనం స్వాధీనం
- మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26 :**




మణుగూరు మండల కేంద్రంలో గురువారం రథంగుట్ట అర్బన్‌పార్కు వద్ద గంజాయి తరలిస్తున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకొని వారివద్ద నుంచి 21.5కేజీల గంజాయి, టయోటా ఫార్చునర్ కారును స్వాధీనం చేసుకున్నట్లు మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి తెలిపారు. ఆయన గురువారం విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం.. మణుగూరు రథంగుట్ట అర్బన్‌పార్కు వద్దఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రమేష్, వారి సిబ్బంది కలిసి వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా టయోటా ఫార్చునర్ కారులో ఆరుగురు వ్యక్తులు గంజాయి తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన షేక్ సమీర్, సయ్యద్ అబూబకర్, షేక్ ఫైసల్, ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన తానంకి ప్రవీణ్, కోట హరీష్, యశ్వంత్‌కుమార్‌లు ముఠాగా ఏర్పడి ఒరిస్సాలోని మల్కాజిగిరి నుంచి హైదరాబాద్‌లోని పాతబస్తీకి గంజాయి తీసుకొని వెళుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. వెంటనే వీరిని మణుగూరు ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు, పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.13లక్షలు ఉంటుందని మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి తెలిపారు. ఈ తనిఖీల్లో కరీం, సుధీర్, వెంకటేష్, హనుమంతరావు, హరీష్, ఉపేందర్, వీరబాబులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో సూడి ఆవు మృతి

- రూ.80వేల నష్టం
- లబోదిబోమంటున్న బాధిత రైతు కుటుంబీకులు
- ఆదుకోవాలని దీనంగా ఏకరువు



**కామేపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం గోవిందా్రల గ్రామంలో విద్యుత్ షాక్ తో సూడి ఆవు గురువా రం మృతి చెందింది.అందుకు సంబంధించిన వివరాలు బాధి త రైతు కుటుంబీకుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. లాకావత్ భీముడు ఆవు మేత మేయటానికి సమీపం లోని పంట చేలకు వెళ్ళింది. ఈ క్రమంలో గుగులోత్ హర్ష నర్సరీ వద్ద ఉన్న విద్యుత్ సపోర్ట్ తీగకు విద్యుత్ ప్రవ హిస్తూ ఉండటంతో ఆవు తగిలి అక్కడికి అక్కడే మృతి చెందింది.మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ. 80 వేలు ఉంటుందని రైతు లకావత్ భీముడు పేర్కొన్నాడు.మృతి చెందిన ఆవు వద్ద భీముడు కుటుంబ సభ్యులు కన్నీరుగా మున్నీరుగా విలపించారు.ఈ విషయం తెలుసుకున్న కొత్త లింగాల విద్యుత్ శాఖ ఏఈ ఎన్.శ్రీనివాసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెంది న ఆవును పరిశీలించారు. ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని రైతుకు న్యాయం జరిగేటట్లు చూస్తానని తెలిపా రు.మండల పశు వైద్య అధికా రి డాక్టర్ నాగులు పంచనామా నిర్వహించారు.మృతి చెందిన ఆవును విద్యుత్ శాఖ లైన్‌ఇ న్స్పెక్టర్ ఆశీర్వాదం,జూనియ ర్ లైన్మెన్ కుమార్,సురేష్,భ ద్రు తదితరులు పరిశీలించా రు.కరెంట్ షాక్ తో సూడి ఆవు మృతి చెందడంతో ప్రభుత్వం పరిహారం అందజేసి ఆదుకో వాలని బాధిత రైతు కుటుంబీ కులు దీనంగా వేడుకుంటు న్నారు.

# విద్యార్థులు యువత మాదక,ద్రవ్యాల మత్తులో పడవద్దు

- ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

-విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి -ఎస్సైస్వప్న



**భద్రాచలంటౌన్,జూన్ 26, ప్రభాతవార్త :**
ప్రపంచ మాదకదవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏఎస్పీ ఛాంబర్‌లో అవగాహన వాల్ పోస్టర్‌లను భద్రాచలం విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ... విద్యార్థులు యువత మాదక ద్రవ్యాలకు , చెడు వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలు కూడా మాదక ద్రవ్యాలు అక్రమ అమ్మకం కొనుగోలు చేస్తున్నట్టు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిమాణాలు పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పట్టణ ఎస్సై స్వప్న, శ్రీ సురక్ష హాస్పిటల్ డాక్టర్ అక్కినేని లోకేష్‌లు మాట్లాడుతూ.. విద్యార్థులు మాదకద్రవ్యాల మత్తులో చిక్కుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. మాదకద్రవ్యాల డ్రగ్స్ నిర్మూలన పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలైన గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపైన లఘు చిత్రం ద్వారా విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఇటీవల కాలంగా యువత దుర్ వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెడు స్నేహాలు చేయకూడదని డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలు వాడిన,



అమ్మిన వాడమని ప్రోత్సహించిన వారి వివరాలను తెలియజేయాలని ఆయన తెలిపారు. తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యార్థి దశలో చక్కటి ప్రణాళిక బద్ధంగా చదువులను కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు క్రమశిక్షణ విద్యార్థుల అవసరమని క్రమశిక్షణతోనే విద్యాభ్యాసం జరగాలన్నారు అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్యామ్ ప్రసాద్ ,కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి, మదర్ తెరిసా ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి,ట్రస్ట్ సభ్యులు బూరం .నవీన్ షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మహ్మద్ సింద,కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.




## ఇసుక ర్యాంపుపై ట్రిబునల్‌లో ఫిర్యాదు చేశాం

-తెల్లం నరేష్



**చర్ల, ప్రభాతవార్త :**
నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ ఆదేశాలను ధిక్కరించి సీతమ్మసాగర్ ప్రాజెక్టు కింద డిసిల్‌టేషన్ పేరుతో ఇసుకకు అక్రమ అనుమతులు ఇచ్చారని, ఈ అక్రమ అనుమతులను రద్దు చేయాలని తెల్లం నరేష్ డిమాడ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణమే నిలిచిపోగా ఆ డీసీల్‌టేషన్‌కు ప్రభుత్వం ఎలా అనుమతులు ఇస్తుందని ప్రశ్నించారు. ఒక పక్క రూ.53.41 కోట్ల పెనాలిటీ విధించబడిందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వ సుప్రీంకి అప్పీల్ చేయడానికి సిద్ధపడుతున్న పరిస్థితుల్లో ఈసి క్లియరెన్స్ కనుచూపుమేరల్లో లేదని, అయినా ఈ ప్రొసీడింగ్స్ ఏమిటో..దీనికి ఇరిగేషన్ వారు ఏవిధంగా పచ్చజెండా ఊపారో అన్నింటినీ తాను నివేదిస్తానని తెల్లం నరేష్ తెలిపారు.

# సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు

-ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణ, పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను ఉపేక్షించేది లేదని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. గంజాయి, మద్యం, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై కొంతమంది యువత సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇకపై భద్రాచలం పట్టణంలో పోలీసు వారు అనుమా నిత ప్రాంతాల్లో, గంజాయి హాట్స్పాట్స్ గా గుర్తించిన ప్రదేశాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. భద్రాచలం మీదుగా వివిధ ప్రాంతాల నుండి ఎలాంటి నిషేధిత పదార్థాలు తరలి వెళ్లకుండా పగలు, రాత్రి తేడా లేకుండా పోలీసులు వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. భద్రాచలం పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా ఆకతాయిలు గంజాయి సేవిస్తున్నట్లు గానీ, రవాణా చేస్తున్నట్లుగానే సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. ఇందులో భాగంగానే బుధవారం రాత్రి సమయంలో ఏఎస్పీ భద్రాచలం పట్టణంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.





## ఉద్దీపకం పుస్తకాల ముద్రణ, సరఫరాల కొరకు టెండర్లు ఆహ్వానం

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త :**



గిరిజన బాలబాలికలకు పునాది నుండి విద్యాభ్యాసం మెరుగుపరచి, వారిలో నైపుణ్యాలు, ప్రతిభను పెంపొందించడానికి గిరిజన ప్రాథమిక మరియు ఆశ్రమ పాఠశాలలోనీ గిరిజన విద్యార్థులకు ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు (ఉద్దీపకం వర్క్ బుక్2) ముద్రించి సరఫరా చేయటం గాను భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో గల ప్రింటింగ్ ప్రెస్ దారుల నుండి స్వల్పకాలిక టెండర్లు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాఠశాలల్లో సుమారుగా 13,206 మంది విద్యార్థులకు 30,89,784 పేజీలను ముద్రించి సరఫరా చేయవలసి ఉంటుందని అన్నారు. కావున ఆసక్తిగల ప్రింటింగ్ దారులు షార్ట్ టెండర్ ఫారాలను డిడి (టి డబ్ల్యూ) కార్యాలయం, ఐటీడీఏ, భద్రాచలం నుండి తగిన రుసుము డిడి రూపంలో చెల్లించి పొందవలసిందిగా ఆయన కోరుచూ, ఇట్టి టెండర్ ఫారంలను ఈనెల 28వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు సమర్పించాలని, సాయంత్రం ఐదు గంటలకు ఐటీడీఏ భద్రాచలం కార్యాలయంలో టెండర్ నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. పూర్తి వివరములకు ఉపసంచాలకులు (గి,సం, శాఖ) ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం ఫోన్ నెంబర్లు 9701315526 మరియు 9182861609 ద్వారా తెలుసుకోవాలని ఆయన కోరారు.

## విద్యార్థులు మత్తు పదార్థాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
ప్రభుత్వ జూనియర్ కళాశాల దుమ్ముగూడెం నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ కెపిడి వరరాజు అధ్యక్షతన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపల్ కెపిడి వరరాజు మాట్లాడుతూ... విద్యార్థులు మత్తు పదార్థాల పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థి దశలోనే ఎక్కువగా మత్తు పదార్థాలకు అలవాటు అవుతారని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మరో సీనియర్ అధ్యాపకులు పవన్ కుమార్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు సేవించడం వల్ల నరాల వ్యవస్థ పై అది పనిచేసి మనిషి వివేకాన్ని కోల్పోతాడని కుటుంబం మీద కూడా ఆ ప్రభావం చాలా ఉంటుందని తెలియజేశారు. మరో అధ్యాపకులు సుమన్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను తెలుసుకొని ఉండాలని పలు విషయాలు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లెల శ్రీనివాస్ రావు ... మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని వారి తల్లిదండ్రులకు కూడా వాటి వల్ల కలిగే నష్టాలను వివరించాలని గ్రామంలో కూడా మత్తు పదార్థాల పట్ల అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు, ఇతర అధ్యాపక అజాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## దాశరథి శతజయంతి అధికారికంగా నిర్వహించాలి

-టీపీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పెద్దలకు వినతిపత్రం సమర్పించిన కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**



తెలంగాణ సాహితి యోధుడు, పద్యరచన కావ్య పితామహుడు దాశరథి కృష్ణమాచార్య జులై 22న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి హైద్రాబాద్‌లో కాంగ్రెస్ పెద్దలను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, హైద్రాబాద్ మినరల్ డెవెలపర్స్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్‌కుమార్, జనక ప్రసాద్‌లను గాంధీభవన్‌లో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దాశరథి కృష్ణమాచార్య పేరిట సంగీత, సాహిత్య కళారంగంలో విశేషంగా కృషి చేసిన వారికి దాశరథి కృష్ణమాచార్య 2025 అవార్డులను ప్రకటించారు. తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ నిజాం కాలం నాటి నిరంకుశ పాలనపై జైలు గోడలపై తన కవితలతో అగ్నిజ్వాలను రగిలించి తెలంగాణ ఏర్పాటు కోసం ప్రజలను చైతన్య పరిచిన అభ్యుదయ కవి దాశరథి అని కాంగ్రెస్ పెద్దల దృష్టికి ఆయన తీసుకుని వెళ్ళారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు ఈ విషయం సీఎం దృష్టికి తీసుకు వెళ్తానని కళాకారుడు నాగేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు.



## చోరీ కేసులో ఇద్దరుకు జైలు శిక్ష

**బూర్గంపహాడ్ ,జూన్ 27, ప్రభాతవార్త:**
దొంగతనం కేసులో ఇద్దరు ముద్దాయిలు కి రెండు సంవత్సరాలు జైలు శిక్ష వెయ్యి రూపాయలు జరీ మన విధించారు .జ్యుడీషియల్ కోర్టు వివరాలు ప్రకారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని బూర్గంపహాడ్ గ్రామానికి చెందిన వంగపూడి నాగమణి అను మహిళ 12 ఏప్రిల్ 2021న తన ఇంట్లో దొంగతనం జరిగిందని బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ నందు కేసు పెట్టినది తదుపరి బూర్గంపహాడ్ పోలీసులు ఇద్దరు వ్యక్తులపై కేసు పెట్టినారు . సారపాక చెందిన కనుమల్ల సందీప్ అలియాస్ సమ్మయ్య,బూర్గంపహాడ్ కు చెందిన పుట్టి నవీన్ కుమార్ అలియాస్ నవీన్ అను ఇద్దరిపై ఎఫ్ ఐ ఆర్ రిజిస్టర్ చేసి కోర్టు నందు చార్జి సీటు దాఖలు చేశారు అది సీసీ నెంబర్ 823/2021 గా కేసు నడుస్తూ వస్తుంది. ఈ కేసులో గురువారం తుది తీర్పును జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వి.శివ నాయక్ వెలువరించారు ఈ తీర్పులో ముద్దాయిలిద్దరికీ రెండు సంవత్సరాలు జైలు శిక్ష వెయ్యి రూపాయలు జరిమాన విధించారు.

# మత్తు పదార్థాల వనిఇయోగంతో జీవితం అంధకారం

- అదనపు సీనియర్ సివిల్ జడ్జి కవిత

కొత్తగూడెం, జూన్ 26 – ప్రభాతవార్త:

మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని, డ్రగ్స్, గంజాయి వంటి వాటికి యువత,విద్యార్థులు దూరంగా ఉండాలని అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.కవిత అన్నారు. కొత్తగూడెం లో ఉన్న శ్రీ రామచంద్ర ఆర్ట్స్, సైన్స్ డిగ్రీ కళాశాలలో గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగ జరిగిన న్యాయ చైతన్య కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. యువతకు బాధ కలిగినప్పుడు మత్తు పదార్థాలకు అలవాటు పడి దాన్ని వ్యసనంగా మార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగ ఉంటూ ఆరోగ్యకరమైన జీవితం గడపాలని సూచించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ కలిగి చెడు అలవాటుకు దూరంగా ఉండాలని తెలిపారు. డ్రగ్స్ వినియోగం సమాజంలో అతిపెద్ద సమస్యగ మారిందని ముఖ్యంగ యువత వాటి భారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన నిశితంగా పరిశీలిస్తుండాలని కోరారు. కార్యక్రమం అనంతరం న్యాయమూర్తి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తమరావు, డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, అసిస్టెంట్




లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ సాహితీ, పావని, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. పద్మ, డి.రమేష్, వైస్ ప్రిన్సిపల్ డా. ఎం.పూర్ణ, యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ చందర్ రావు, డా.ఎన్. శ్రీదేవి, పి. శ్రీనివాసరావు, న్యాయవాదులు ఎండి సాధిక్ పాషా, మారపాక రమేష్‌కుమార్, అధ్యాపకులు, పాల్గొన్నారు.







చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# అధికారులు, ఉద్యోగులకు ఫారం-16 అందజేత

రుద్రంపూర్, జూన్ 26 – ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ షాలేం రాజు ఆధ్వర్యంలో ఫారమ్16 పత్రాలను విభాగాధిపతులు, ఉద్యోగులకు అందజేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... కొత్తగూడెం ఏరియాలో ఫారమ్16లు మిగతా ఏరియాల కంటే ముందుగానే జారీ చేయబడడం జరుగుతోందని తెలిపారు. అలాగే, ఫారమ్16 పత్రాలు అందుకున్న అనంతరం ఉద్యోగులు తమ ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) ఫైల్ చేసుకోవడాన్ని సమయానికి నిబద్ధంగా పూర్తి చేయాలని, తద్వారా ఆదాయపు పన్ను శాఖ నుండి ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం గారితో పాటు ఎస్ఓటు జీఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజినీర్ కే సూర్యనారాయణ రాజు, ఏజీఎం (ఫైనాన్స్) కే హన సుమలత, డిజీఎం(పర్సనల్) జీ.వి. మోహన్ రావు, డిజీఎం(ఐఈడి) ఎన్. యోహాన్, డివై పిఎం హరీష్ గోవర్ధన, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ మజ్జి మురళి, జీఎం ఆఫీస్ ఏఐటియూసి పిట్ సెక్రెటరీ కే.సౌజన్య, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# సోలార్ మోడల్ హౌస్ ను ప్రారంభించిన సింగరేణి డైరెక్టర్లు...

రుద్రంపూర్, జూన్ 26 – ప్రభాతవార్త:




సింగరేణి కొత్తగూడెం ఏరియా 10.5 మెగా వాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ 3 ఇంక్లైన్ వద్ద నూతనంగా నిర్మించిన సోలార్ మోడల్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారి ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి. సత్యనారాయణ రావు డైరెక్టర్ (ఈ అండ్ ఎం), ఎల్.వి సూర్యనారాయణ (ఆపరేషన్స్), కే.వెంకటేశ్వర్లు ( ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) చేతుల మీదుగా మోడల్ హౌస్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఈ అండ్ ఎం) మాట్లాడుతూ... ఈ సోలార్ మోడల్ హౌస్ ను దాదాపు 37 లక్షల వ్యయం తో నిర్మించామని ఈ హౌస్ లో నిర్మించుటకు ముఖ్య కారణం ముఖ్య కారణం సింగరేణి సోలార్ పవర్ ప్లాంట్ ఎక్కడెక్కడ ఉన్నాయి వాటి విస్తీర్ణం అలాగే వాటి వివరాలను తెలియజేయగలరు హౌస్



నందు ఆర్జి. 3 ఓసి ఓబి దంపు పై ఏర్పాటు చేయబోతున్న సోలార్ ప్లాంట్ అలాగే ఎస్టిపిపి నందు ఐదు మెగా వాట్స్ ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ అలాగే నూతనంగా నిర్మించబోతున్న 22.5 మెగా వాట్స్ సోలార్ పవర్ ప్రాజెక్ట్ వివరాలను పూర్తిగా విశ్లేషించుటకు అనువుగా ఉండేలా ఈ నిర్మాణాన్ని చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ల గారితో పాటు కొత్తగూడెం ఏరియా జీఎం ఎం షాలేం రాజు, జీఎం(ఈ ఎం) సోలార్ ఎనర్జీ జి.ఎస్.జానకి రామ్, జీఎం(ఈ ఎం) వర్క్ షాప్ ఎనర్జీ మేనేజ్మెంట్ పి. ఫిటజెర్రాల్డ్ జేసురత్నం, కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి జక్కుల గట్టయ్య, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ ఉపేందర్ బాబు, ఎస్ఓటు జీఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఏజీఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజీఎం( ఫైనాన్స్) కే. హన సుమలత, డిజీఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజీఎం (ఈ ఎం) ఏరియా వర్క్ షాప్ టి. శ్రీకాంత్, ఇతర విభాగాల అధిపతులు, సంబంధిత అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పరిష్కారం దిశగా పోడు వివాదం

- ఆదివాసీలకు న్యాయం చేస్తామని అధికారుల హామీ

బూర్గంపహాడ్, జూన్ 27, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలంలోని ఇరవెండి బీట్ పరిధిలోని కోసగుంపు గ్రామంలో పోడుభూముల్లోకి అటవీ అధికారులు జేసీబీతో వెళ్లడంతో అడ్డుకున్న గిరిజన మహిళలు అటవీ అధికారులకు వర్గాలపై ఘర్షణ జరిగిన దాడి సంఘటనలపై రాష్ట్ర అటవీశాఖ, పర్యావరణ శాఖామంత్రి కొండా సురేఖ బుధవారం పోడు వివాదానికి సంబంధించి నివేదికను తెప్పిస్తామని చెబుతూ సంఘటనపై విచారణకు ఆదేశిస్తామని చెప్పారు. పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఐటీడీఏ పీవో, లు ఇక్కడి అధికారులను ఆదేశించడంతో గురువారం కోసగుంపును భద్రాచలం ఆర్డీవో దామోదర్రావు, బూర్గంపహాడ్ తహశీల్దార్ శిరీష, అశ్వాపురం అటవీ రేంజ్ అధికారి రమేష్ లతో పాటు పలువురు అధికారులు గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. ఈ విచారణలో పోడు గిరిజనులపై జరిగిన దాడి, ఇతర అంశాలతో కూడిన వివరాలతో నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. అయితే ఇప్పటికే పోడు గిరిజనులు సాగుచేసుకుంటున్న భూమికి సంబంధించి 34 కుటుంబాల వారికి ఒక్కో కుటుంబానికి సాగుచేస్తున్న భూమిలో మూడెకరాల చొప్పున పట్టాలు చేసి ఇస్తామని ఫారెస్టు అధికారులతో హామీ ఇప్పించారు. పోడు భూములకు పట్టాలిస్తామని చెప్పడంతో అధికారుల హామీకి గిరిజనులు కూడా సూచనప్రాయంగా అంగీకరించారని తెలిపారు. విచారణకు వెళ్లిన అధికారుల్లో ఐటీడీఏ ఏవో రాంబాబు, కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, భజన సతీష్, మాజీ సర్పంచ్ ఆర్ ఎం శ్రీలక్ష్మి, ఇరవెండి గ్రామనాయకులు, కోసగుంపు పోడు గిరిజనులు ఉన్నారు.

# పోలీస్‌శాఖలో నిరుపయోగంగా ఉన్న వస్తువుల వేలంపాట

- రూ.3,07,100 ఆదాయం

కొత్తగూడెం క్రైం, జూన్ 26 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖలోని వివిధ విభాగాలకు సంబందించి నిరుపయోగంగా ఉన్న వస్తువులను గురువారం నాడు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురం నందు బహిరంగ వేలంపాట ద్వారా విక్రయించడం జరిగింది. ఈ వేలంపాటలో కంప్యూటర్ మానిటర్లు, సీపీయూలు, కీబోర్డులు, మోస్లు, యుపిఎస్‌లు,ట్యాబ్ లు, యాపిల్ ఐ ప్యాడ్ లు, ఇన్వర్టర్, ఇన్వర్టర్ బ్యాటరీలు, డ్రాగన్ లైట్లు, టార్చ్ లైట్లు, క్లోత్



టెంట్లు,టేబుళ్లు, కుర్చీలు,బీరువాలతో పాటు ఇతర ఫర్నీచర్ సామాగ్రిని మరియు ఇతర వస్తువులకు వేలంపాట నిర్వహించారు.ఇట్టి వేలంపాటకు సంబంధించి జిల్లా ఎస్పీ గారి సూచనల మేరకు ఒక కమిటీని నియమించడం జరిగింది.కమిటీ చైర్మన్ గా డిఎస్పీ మల్లయ్య స్వామి,సభ్యులుగా ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఏవో మంజ్యా నాయక్, ఆర్ఐ అడ్మిన్ లాల్ బాబు,ఆర్ఐ వెల్ఫేర్ కృష్ణారావు,కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసరావులు నియామతులయ్యారు. ఈ కమిటీ సమక్షంలో జరిగిన ఈ బహిరంగ వేలంపాటలో అన్ని వస్తువులను రూ.3,07,100 రూపాయలకు ఆసక్తి గల సభ్యులు చేజిక్కించుకోవడం జరిగిందని తెలిపారు.

# గుండెపోటుకు గురై ఉపాధ్యాయుడు మృతి

మధిర జూన్ 26 ప్రభాతవార్త :

గుండెపోటుకు గురై పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయుడు సోమవరపు నరసింహారావు (54) గురువారం అర్ధరాత్రి మృతి చెందారు. మండల పరిధిలోని రాయపట్నం గ్రామానికి చెందిన



ఈయన మధిర టీచర్స్ కాలనీలో నివాసం ఉంటూ హరిజనవాడ ఉన్నత పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేయుచున్నారు. ఈయన మృతి పట్ల మండలంలోని ఉపాధ్యాయులు తీవ్ర దిగ్భ్రాంతిని ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు పట్ల ధన్యవాదాలు

- మోరంపూడి కుటుంబానికి పరామర్శ

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**ములకలపల్లి, జూన్ 26 ప్రభాతవార్త :**

గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో పార్టీ గెలుపు కోసం కృషిచేసిన నాయకులు, పట్టభద్రులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్రెడ్డి గురువారం ధన్యవాదాలు తెలిపారు. తొలుత అనారోగ్యంతో మృతిచెందిన మోరంపూడి రమేష్ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి పరామర్శించి అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి మన అభ్యర్థులను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలు రైతు రుణమాఫీ, రైతు భరోసా, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు ఆత్మీయ భరోసా, వడ్లకు 500 బోనస్,కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా తులం బంగారం,మహిళలకు 2500 రూపాయలు, వృద్ధులకు 4000 పించను, విద్యార్థులకు స్కూటీలు, సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు,నిరుద్యోగ భృతి, వంటి పథకాలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవటం వల్ల ప్రతి ఒక్క కుటుంబం ఎంత నష్టపోయిందో అందరికీ వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ మట్ల నాగమణి, నాయకులు కొండ్రు సుందర్రావు, భారత రాంబాబు, వాడే నాగరాజు, బైటి రాజేష్, యువజన అధ్యక్షుడు తాటి ప్రవీణ్, కుంజా వెంకటేష్, వాడే నాసరయ్య, సాయన్ని సుబ్బారావు, ఏసుపాక వెంకటేశ్వర్లు, తానం కృష్ణ, తాటి రవి, ఊకె అశోక్, బొర్రా సుధాకర్, ఆదిమూలం యాదగిరి, నున్ననవీన్, వీరమల్ల చందు, కొట్టే శేషు, సిద్దెల వెంకటేష్, అనుమాల వెంకటేశ్వరరావు, జక్క రామారావు, కొండ్రు శ్రీను, కొరసా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల్లో నిర్మాణాలను పూర్తి చేయాలి: ఏనుగుల రాకేష్ రెడ్డి





**అన్నపురెడ్డిపల్లి, జూన్ 26, ప్రభాతవార్త:**

భారత రాష్ట్ర సమితి పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గురువారం పర్యటించారు. బాలాజీ దైవ క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుని.ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో అశ్వారావుపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, పలువురు నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం స్థానిక నాయకుడు జంగాల ఉమా స్వగృహంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ వరినాట్లుకు ముందు రైతుల అకౌంట్లోకి కెసిఆర్ రైతు బంధు వేస్తే.కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లకు ముందు రైతు భరోసా వేసిందన్నారు.పదేళ్ల అధికారానికి దూరమైన కాంగ్రెస్ పార్టీ.మళ్ళీ ఎక్కడ అధికారం రాదేమోన్న భయంతో తెలంగాణ ప్రజానీకానికి అనేక ఎన్నికల హామీలు ఇచ్చి నెరవేర్చట్లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి రైతుల సమస్యలను పక్కనపెట్టి. రెండుసార్లు రైతు భరోసా ఎగ్గొట్టి మూడవసారి పాక్షికంగా రైతు భరోసా ఇచ్చిందని.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓట్ల కోసం మళ్ళీ రైతు సంబరాలని కొత్త నాటకానికి తెరలేపిందన్నారు. రైతు సంబరాలు రైతు భీమా అగినందుకు చేసుకోవాలా ?.లేక పంటలు కొనుగోలు చెయ్యక. రైతుల ధాన్యాన్ని వానలో తడిపినందుకు చేసుకోవాలా ?.పంటలకు బోనస్ అని ప్రగల్బాలు పలికి సన్న వడ్లకే బోనస్ ఇచ్చినందుకు చేసుకోవాలా? అని దుయ్యబట్టారు.సకాలంలో రైతు బంధు ఇస్తే రైతులే సంతోషంగా వాళ్ళ ఇళ్లలో సంబరాలు చేసుకుంటారన్నారు.కేంద్ర ప్రభుత్వం సైతం కేసీఆర్ ఆలోచనను కాపీ కొట్టి కిసాన్ సమ్మాన్ యోజన పథకాన్ని అమలు చేసిందని స్పష్టం చేశారు.అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్మాణ దశలోనే ఆగిపోయిన భవన నిర్మాణ పనులను,కాంపౌండ్ వాల్ పనులను బిఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి రాకేష్ రెడ్డి పరిశీలించారు.కేసీఆర్ నాయకత్వంలో మెచ్చా నాగేశ్వరరావు కృషితో 5 కోట్లు నిధులతో భవన నిర్మాణ,ప్రహరీ గోడ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అర్థాంతరంగా ప్రారంభ దశలోనే నిలిపేశారన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు కీలకమైన మంత్రులు ఉన్నప్పటికీ 18 నెలలుగా మండల కేంద్రంలో ఎందరో విద్యార్థులకు వరంగా నిలిచే ఈ ఆశ్రమ పాఠశాలను పట్టించుకోకపోవడం దారుణం అని పేర్కొన్నారు.పిల్లర్ల మధ్యలో పిచ్చి మొక్కలుతో దర్శనమిస్తున్న ఈ నిర్మాణాన్ని చూస్తుంటే ఎంతో ఆవేదన కలుగుతోందన్నారు.ఆశ్రమ పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడం వల్ల రాత్రుల్లు విద్యార్థినులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ప్రహరీ గోడ మంజూరు చేయిస్తే కనీసం పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.తక్షణమే ఆదివాసి బిడ్డలకు ఎంతగానో ఉపయోగపడే గిరిజన ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణాన్ని, ప్రహరీ గోడ నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తాం అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రస్తుతం ఉన్న పాఠశాలలను చక్కగా నడిపిస్తే.. తెలంగాణ ప్రజలు మెచ్చుకుంటారని హితవుపలికారు.పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ గాలికి వదిలేసి.విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే నిర్మాణలను సర్వనాశనం చేయాలని. కెసిఆర్ ఆనవాళ్లను చెరిపేయాలని.కంకణం కట్టుకున్నాటుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోయినపల్లి సుధాకర్ రావు,భారత రాంబాబు,మామిళ్ళపల్లి రామారావు, సున్నం లలిత, లక్ష్మణ్ రావు,జంగాల ఉమామహేశ్వరరావు,వీరబోయిన వెంకటేశ్వరరావు,కొత్తూరు వెంకటేశ్వరరావు,భూపతి నరసింహారావు,సవలం ప్రకాష్,చల్లా రాంబాబు,నారం రాజశేఖర్ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యుత్ఘాతంతో పాడిగేదెలు మృతి

**ములకలపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:**

మేతకు వెళ్ళిన పాడి గేదెలకు విద్యుత్ షాక్ తగలడంతో మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సీతాయగూడెం పంచాయతీ కొమ్ముగూడెం లో గురువారం చోటుచేసుకుంది. కొమ్ముగూడెం గ్రామానికి చెందిన మడివి వెంకటేశ్వర్లు రెండు గేదెలు, కోడిమె రాములుకు చెందిన ఒక గేదె మేతకు వెళ్లి తిరిగి రాలేదు. పాడి గేదెల యజమానులు తమ గేదలు కోసం గ్రామ శివారు లోకి వెళ్లి చూడగా అక్కడే పడి ఉన్న విద్యుత్ తీగలకు తగిలి మృతి చెందిన పాడిగేదెలు కనిపించాయి. మేత మేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి మృత్యువాత గురయ్యాయని యజమానులు వాపోయారు. మృతి చెందిన పాడి గేదల విలువ రూ.2 లక్షలు ఉంటుందని, విద్యుత్ శాఖ తమ గేదెలకు



నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకున్నారు.




## మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

**పాల్వంచ క్రైం, జూన్ 26 - ప్రభాతవార్త:**




జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ సతీష్కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రజలకు మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించారు. ప్రస్తుతం మాదక ద్రవ్య వ్యసనం విధ్వంసక ప్రభావాన్ని, అది శరీరానికి హాని కలిగించడమే కాకుండా కుటుంబాలను, సమాజాలను కూడా నాశనం చేస్తుందని అన్నారు. పట్టణంలోని పలు చోట్ల, కాలేజీల్లో విద్యార్థులకు దీనిపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సమాజంలో యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా పోరాటం చేయాలని, దీన్ని తరిమికొట్టేందుకు అందరూ కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సీఐ సతీష్, ఎస్సైలు సుమన్, జీవన్రాజు, దేవ్సింగ్, కళ్యాణి, సిబ్బంది, తహసీల్దార్ దారా ప్రసాద్, ఎక్సైజ్ సీఐ ప్రసాద్, కేటీపీఎస్ ఎస్పీఎఫ్ ఇన్స్పెక్టర్ కిరణ్, ఫారెస్టు సిబ్బంది, కేఎల్ఆర్, అనుబోస్, కృష్ణవేణి కాలేజీల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రదాన మంత్రి దర్తి అబా జన్ జాతీయ గ్రామ్ అభియాన్ సదస్సులు

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 26 - ప్రభాతవార్త:**

ప్రదాన మంత్రి జన్ జాతీయ గ్రామ్ సదస్సులలో భాగంగా గురువారం ఉదయం మండలంలోని బంగారు చెలక గ్రామపంచాయతీ కార్యాలయములో నిర్వహించనైనది. చింతపెంటిగూడెం, బంగారుచెలక గ్రామ ప్రజలు పాల్గొనారు. ఈ గ్రామ సదస్సుకు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఏఈఈ ఐబీ హుసేన్ అధ్యక్షతన ఏర్పాటు చేరశారు. ఈ గ్రామ సభ /సదసులో ఐటీడీఏ ప్రత్యేక అధికారి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ... భారత ప్రభుత్వము మరియు భారత ట్రైబ్యుల్ మినిస్టర్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించియున్నారు.రాష్ట్రంలో 130 గ్రామ పంచాయతిలకు ఎంపిక చేసి ఐటీడీఏ పీవో ఆదేశానుసారము గ్రామ సదస్సులు నిర్వహించవలసినదిగా ఆదేశించి నందున మండల అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుట జరిగినది అని తెలియజేసియున్నారు. ఈ సదస్సుకు తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో టి అంకుబాబు, ఏఈవో పవన్, మెడికల్ డాక్టర్ సిబ్బంది, ఏపీవో రాజు హాజరైనారు. ఈ గ్రామ సభకు సుమారు 100 మంది ప్రజలు హాజరైనారు.ఆధార్ కార్డ్ 4,ఆయుష్మాన్ భారత్ 6, కుల ధృవీకరణ కోసం 2, రేషన్ కార్డ్ 15, ఉపాధి హామీ జాబ్ కార్డ్3, ఇతర సర్టిఫికేట్ కొరకు 12 మొత్తం 32 ధరఖాస్తులు వచ్చినాయి.



# గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి: టీఎస్ యుటిఎఫ్

బోనకల్, ప్రభాతవార్త :



గురుకుల ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సభ్యత క్యాంపెయిన్ లో భాగంగా బోనకల్లో సోషల్ వెల్ఫేర్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాల సమయసారణిని మార్చి శాస్త్రీయతతో కూడిన సమయసారణిని ప్రకటించాలని అని అన్నారు. 010 హెడ్ ద్వారా జీతాలు చెల్లించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, గ్రేడ్ టు ప్రిన్సిపాల్స్ కు గెజిటెడ్ హోదా కల్పించాలని, కేర్ టేకర్స్ ను నియమించాలని, ప్యారిటీ స్కేల్స్ ఇవ్వాలని, ఆప్షనల్ హాలిడే సౌకర్యం కల్పించాలని, టి ఎస్ జి ఎల్ ఐ సౌకర్యం కల్పించాలని, జూనియర్ కళాశాలలో ఇద్దరు గణిత లెక్చరర్స్ ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని, పాఠశాల స్థాయిలో ఇంగ్లీష్ బోధనకు ఇద్దరు పీజీటీ, మరియు ఇద్దరు టీజీటీ ఉపాధ్యాయులు ఉండే విధంగా తగిన చర్యలు గైకొనాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు కె.లక్ష్మణరావు, కే. యోహన్, మండల అధ్యక్షులు గార్లపాటి చిన్న రంగారావు, ఉపాధ్యక్షులు పి .గోపాలరావు, పి. నరసింహారావు, నరేంద్ర సింహ , రిటైర్డ్ ఉపాధ్యాయులు పివి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




# ఆదర్శ కమ్యునిస్టు ప్రభాకర్..

## - భాగం హేమంతరావు

చింతకాని ప్రభాతవార్త జూన్ 26:



బ్రతికినంతకాలం ఎత్తిన ఎర్రజెండా చేతపట్టిన పెరిక ప్రభాకర్ ఆదర్శ కమ్యునిస్టు గా బ్రతికాడని సీపీఐ జాతియ సమితి సభ్యులుభాగం హేమంతరావు అన్నారు.నేరడ గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు పెరిక ప్రభాకర్ సంస్మరణ సభ గురువారం శాఖ కార్యాదర్శి షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ నేరడ అభివృద్ధిలో ప్రభాకర్ పాత్ర ఎనలేనిదన్నారు. నిత్యం ప్రజాసమస్యలే ఎజెండాగా పనిచేసేవాడన్నారు.ఈ ప్రాంతంలో కమునిస్టు ఉద్యమం బలపడటానికి ప్రభాకర్ పాత్ర ఎనలేనిదన్నారు.దూసరి కుటుంబానికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చురుగ్గా తీసుకెళ్ళేవాడన్నారు.పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా, మండలకార్యవర్గ సభ్యులుగా. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా, జనేసేవాదళ్ సభ్యుడిగా పార్టీ ఎదుగుదలకు చేసిన కృషి మరువలేనిదన్నారు. ప్రభాకర్ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అంతకు ముందు ప్రభాకర్ స్మారక సూపాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి , కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, తాటి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు పావులూరి మల్లిఖార్జునరావు, పగిడిపల్లి ఏసు, దూసరి శ్రీరాములు పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, నాయకులు కొల్లి సీతయ్య, అబ్బూరి మహేష్, కొల్లి రవి, వేముల జానకిరామయ్య, అవులూరి రామిరెడ్డి, నీరుడు గోవిందరావు, ఆవుల పుల్లారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్, మంకెన నాగేశ్వరరావు, చెవుల తిరుపతి రావు సీపీఎం మండల కార్యదర్శి రాచబంటి రాము, గ్రామ శాఖ సభ్యులు మట్టా రవి, గోగుల ఆది, బాబి, శంకర్ రావు, గునుగుంట్ల వెంకన్న, గోగుల వెంకన్న, వెంకటేష్, రాగం లింగబాబు, బత్తుల రాధాకృష్ణ, గోగుల వెంకట్రావు, నాగరాజు సుమన్ టివి భక్తీ లైఫ్ స్టైల్ సిఈవోదూసరి నేతాజీ పాల్గొన్నారు.

# నేడు అమరజీవి తూము ప్రకాశ రావు 42 వ వర్ధంతి: సిపిఐ

బోనకల్, ప్రభాతవార్త :



పేద, దళిత ప్రజల ఆశాజ్యోతి, సీపీఐ సీనియర్ నాయకులు, అమరజీవి తూము ప్రకాశ రావు 42 వ వర్ధంతి సభను నేడు కలకోట, రాయన్నపేట గ్రామాల్లో నిర్వహించనున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సభ కలకోటలో ఉదయం 9 గంటలకు, 10 గంటలకు రాయన్నపేటలో నిర్వహిస్తున్నట్లు ఆనందరావు తెలిపారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, ఏనుగు గాంధీ, ఏఐకెఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల రామారావు, సిపిఐ నాయకురాల్సు,్వ ప్రకాశరావు తనుయురాలు బత్తినేని నీరజలు పాల్గొననున్నట్లు తెలిపారు. కావునా సిపిఐ గ్రామ శాఖలు, కార్యకర్తలు, సానుభూతి పరులు, ప్రకాశ రావు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మత్తు వద్దు! - ఆరోగ్యమే ముద్దు!!

## - అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం ర్యాలీలు

మధిర జూన్ 26 ప్రభాతవార్త :



మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా యువత సోల్జర్లుగా సమాజ హితం కోసం బాధ్యత వహించాలని అధికారులు కోరారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ను పురస్కరించుకొని పట్టణంలో గ్రామీణ ప్రాంతాల్లో పోలీస్ శాఖ ఎక్సైజ్ శాఖ న్యాయశాఖ ఆధ్వర్యంలో ర్యాలీలను నిర్వహించారు. షేర్ మత్తు పదార్దాల పునరావాసకేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సు లో ముఖ్య అతిధిగా హాజరైన ఎక్సైజ్ ,ప్రోహిబిషన్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి, పట్టణ పోలీస్ సిఐ దోమల రమేష్, ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి ర్యాలీ ప్రారంభించి మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత తొలి దశలో సరదాగా ప్రారంభం అయి చివరకు నియంత్రణ కోల్పోయి సంఘ వ్యతిరేకశక్తులుగా మారతారని అన్నారు. ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా యువత చెడు వెసనాలకు దూరంగా ఉండి భవిష్యత్తు నిర్మించుకోవాలని అన్నారు. చెడు వెసనాలకు బానిసలై ఒకసారి చట్టానికి దొరికినా పది ఏళ్ల వరకు జైలు జీవితం పరిస్థితులు ఉన్నాయని అన్నారు. డా.అనిమల్ల కొండలరావు మాట్లాడుతూ సమాజంలో ఉన్నతమైన పౌరులుగా ఎదగటం కొరకు షేర్ మత్తు పదార్దాల పునరావాస కేంద్రం కృషి చేస్తున్నదని అన్నారు. కార్యక్రమం లో సంస్థ డైరెక్టర్ గోపాలరెడ్డి ట్రైనీ ఎస్సై నవిత, డాక్టర్ ప్రాణహిత రెడ్డి, మాధవరపు నాగేశ్వరావు సిబ్బంది, బాధితులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### డ్రగ్స్ కేసులతో భవిష్యత్తు అంధకారం: జడ్జి

డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ విషయాలని యువత డ్రగ్స్ వాడకం ద్వారా కేసులలో దొరికితే కఠిన శిక్షలు తప్పవని సీనియర్ సివిల్ జడ్జి ఎన్ ప్రశాంతి అన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు . డ్రగ్స్



తయారు చేయడం వినియోగించడం లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఉద్బోధించారు. తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తతో వ్యవహరించినట్లయితే యువత చెడు వ్యసనాల వైపు మళ్లకుండా మొదట్లోనే గుర్తించి సరైన జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు.

### మాదకద్రవ్య నిర్మూలన లక్ష్యంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి: సీఐ మధు

మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మధిర రూరల్ సిఐడి మధు ఎస్ఐ లక్ష్మీ భార్గవి కోరారు. అవగాహన కార్యక్రమాన్ని కృష్ణాపురం బీసీ హాస్టల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీ కార్యక్రమాన్ని జండా ఊపి సిఐ ప్రారంభించారు. మత్తుపదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి , యాంటి డ్రగ్స్ సోల్జర్ గా సైన్ చేశారు. ఈ సందర్భంగా ది। మాట్లాడుతూ యువత పురోగతికి, భావి జీవితానికి అవరోధంగా ఉన్న మాధకద్రవ్యాలను సమాజం నుండి సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ నిర్ములనకు జిల్లాలోని కళాశాలలో, పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని ఉపాధ్యాయులకు, యాంటీ డ్రగ్ కమిటీలకు, డయల్ 112,1908, పోలీస్ వారికి అందించాలని సూచించారు.



# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం: ఎస్ఐ

## - అవగాహన ప్రతిజ్ఞ విద్యార్థులతో ర్యాలీ

బోనకల్, ప్రభాతవార్త :

అంతర్జాతీయ మాదక ద్రవ్యం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని ఎస్సై పొదిలి వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిర్ములన అవగాహన కార్యక్రమాన్ని షైన్ స్కూల్ పిల్లల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మత్తుపదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి , యాంటి డ్రగ్స్ సోల్జర్ గా సైన్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత పురోగతికి, భావి జీవితానికి అవరోధంగా నిలుస్తూన్న మాధకద్రవ్యాలను సమాజం నుండి సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని విజ్ఞప్తి చేశారు.దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలై అనారోగ్యం పాలవుతూ బంగారు భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా, ఎన్నో చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేస్తూ తమ చేతులారా భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, దానికోసమే ముందుగానే మత్తు పదార్థాలను నిర్మూలించి యువతను మత్తు అనే మహమ్మారి నుండి కాపాడుకోవాలని సూచించారు. మండలం గంజాయి, డ్రగ్స్ నిర్ములనకు జిల్లాలోని కళాశాలలో, పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారూ. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని ఉపాధ్యాయులకు, యాంటీ డ్రగ్ కమిటీలకు, డయల్ 100,1908, పోలీస్ వారికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షైన్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# శిధిలావస్థకు చేరిన నూతన ఎక్సైజ్‌శాఖ భవనం

**-భవన నిర్మాణ కాంట్రాక్టర్ పై చర్యలు చేపట్టండి**

**-మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్**



నేలకొండపల్లి, జూన్ 26 ప్రభాతవార్తః

నేలకొండపల్లి నందు ఎక్సైజ్‌శాఖ నూతన భవనంను నిర్మించిన కాంట్రాక్టర్ పై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. గురువారం నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి స్థానిక 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ గత కొన్నేళ్ళుగా ఎక్సైజ్‌శాఖకు నూతన భవనం లేకపోవడంతో అద్దె భవనాలలో ఉంటూ అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ఈ క్రమంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఎక్సైజ్‌శాఖ అధికారుల ఒత్తిడి మేరకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని ఆయన చెప్పారు. ప్రభుత్వం టెండర్ ద్వారా భవనం నిర్మాణాన్ని చేసిన కాంట్రాక్టర్ ఆభవనాన్ని ఎక్సైజ్‌శాఖకు అప్పగించకుండా ఏళ్ళ తరబడి కాలయాపన చేస్తుస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఏళ్ళు గడుస్తున్నా నేటికి సంభందిత ఎక్సైజ్‌శాఖకు నూతన భవనాన్ని అప్పగించలేదని ఆయన చెప్పారు. భవనం నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించక పోవడంతో భవనం బేస్మెంట్ నెర్రలు బారి శిధిలావస్థకు చేరిందని ఆయన చెప్పారు. ఈ కారణంగానే ఎక్సైజ్ అధికారులు నూతన భవనాన్ని తీసుకునేందుకు అంగీకరించటం లేదని ఆయన చెప్పారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, సంభందిత అధికారులు, ప్రభుత్వ అసమర్ధత కారణంగా లక్షల రూపాయలు వెచ్చించి భవనం నిర్మించినా ఫలితం లేకుండా పోయిందని ఆయన చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నూతన ఎక్సైజ్ భవనం నిర్మాణంలో జరిగిన అవకతవకల పై ఉన్నతాధికారులు విచారణ జరిపి, నాణ్యతా ప్రమాణాలు ఏమాత్రం పాటించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, నూతన భవనాన్ని తగిన మరమ్మత్తులు చేసి ఎక్సైజ్‌శాఖ అధికారులకు అప్పగించి వినియోగంలోకి తీసుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ పాల్గొన్నారు.





# కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమీక్ష



కొత్తగూడెం, జూన్ 26 – ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన మాతృ ఆరోగ్యం, పీసీ, పీఎన్‌డీటీ, రిజిస్ట్రేషన్ అథారిటీపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ శ్రీ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన ముఖ్యమైన జిల్లా స్థాయి ఆరోగ్య సమీక్ష సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలు మాతృ మరణ సమీక్ష, పీసీ, పీఎన్‌డీటీ (ప్రీ కాన్సెప్షన్, ప్రీనాటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ యాక్ట్) కంప్లైయన్స్, జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీపై దృష్టి సారించాయి. మాతృ మరణ సమీక్ష సందర్భంగా, జిల్లా కలెక్టర్ ఇటీవలి మాతృ మరణ కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటనల నుండి నేర్చుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. మెరుగైన ఆరోగ్య సంరక్షణ పద్ధతులు మరియు సమాజ నిశ్చితార్థం ద్వారా భవిష్యత్తులో ఇటువంటి కేసులను ఎలా నివారించాలో అన్ని విభాగాలు అంచనా వేయాలని ఆయన నొక్కి చెప్పారు. ఒక ముందస్తు చర్యగా, గర్భిణీ స్త్రీల ఇళ్లలో మునగ చెట్టు (మునగ చెట్టు) నాటడాన్ని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. దాని అధిక పోషక విలువలు, వ్యాధిని నివారించే సామర్థ్యాన్ని పేర్కొంటూ. పీసీ అండ్ పీఎన్‌డీటీ అథారిటీ కమిటీ సమావేశంలో ప్రతి గర్భిణీ వివరాలనుపోర్టల్‌లో ఆన్‌లైన్‌లో నవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను కాలానుగుణంగా పర్యవేక్షించాలని, చట్టం యొక్క ఏవైనా ఉల్లంఘనలను నివారించడానికి అర్హత కలిగిన సిబ్బంది మాత్రమే డయాగ్నస్టిక్ స్కాన్‌లను నిర్వహిస్తున్నారని ఆయన ఆదేశించారు. దీని తర్వాత, జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం జరిగింది, అక్కడ ఆసుపత్రి యాజమాన్యాలు అర్హత కలిగిన సిబ్బందిని మాత్రమే నియమించాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఏదైనా విచలనాలు లేదా ఉల్లంఘనలకు జరిమానాలు మరియు కఠినమైన అమలు చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశాలకు అనేక మంది కీలక అధికారులు, వాటాదారులు హాజరయ్యారు, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎల్. భాస్కర్ నాయక్, జడ్జి రవి కుమార్, డీఎస్పీ రెహమాన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. జయలక్ష్మీ, ప్రోగ్రామ్ ఆఫీసర్‌డాక్టర్ చైతన్య, డాక్టర్ అనుపమ, పినపాక, సుజాతనగర్, పర్ణశాల, అశ్వపురం, మంగపేట, డిప్యూటీ డెమో ఎండి. ఫైజ్మోహియుద్దీన్‌లు పాల్గొన్నారు.

# స్థానిక సమరం పై కోర్టు తీర్పు

**-సత్తుపల్లిలో అప్రమత్తమైన రాజకీయ పార్టీలు**

సత్తుపల్లి జూన్ 26 ప్రభాతవార్త:

రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సెప్టెంబర్ నెలలోగా నిర్వహించాలని హైకోర్టు తీర్పు ఇవ్వటంతో సత్తుపల్లి లోని రాజకీయపార్టీల నాయకులంతా అప్రమత్తమయ్యారు. వాస్తవంగా ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలు ఏడాది క్రితం జరగాల్సి ఉన్నప్పటికీ అనేక కారణాల దృష్ట్యా ప్రభుత్వం నిర్వహించలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికల గురించి కొందరు హైకోర్టులో పిటిషన్ వేయటంతో కోర్టు విచారణ అనంతరం సెప్టెంబర్ నెలలోగా స్థానిక సంస్థలకు ఎన్నికల నిర్వహించాలని తీర్పువటంతో అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, తెలుగుదేశం సిపిఐ సిపిఎం, పార్టీలు సైతం ఇప్పటినుండే గ్రామ పంచాయతీల్లో తమ అభ్యర్ధులను రంగంలోకి దించాలనే ఆలోచనలో నిమగ్నమయ్యారు.

మండలంలో 22 గ్రామపంచాయతీలు...

సత్తుపల్లి మండలంలో 22 గ్రామపంచాయతీలు ఉండగా 2019లో జరిగిన ఎన్నికల్లో కిష్టారం, రేజర్ల, పంచాయతీలు కాంగ్రెస్ గెలిపించుకోగా, మిగతా గ్రామపంచాయతీలు బిఆర్ఎస్ సానుభూతిపరులు గెలిపించుకున్నారు. మండలంలో గంగారం, సదాశివుని పాలెం, నారాయణపురం, గంగారం, తుంబూరు, తాళ్లమడ, పాకల గూడెం, బేతుపల్లి, కాకర్లపల్లి, గ్రామపంచాయతీలు జనరల్ స్థానాలు కేటాయించగా మిగతా 13 ఎస్సీ ఎస్టీలకు రిజర్వ్ చేశారు. ఈ రిజర్వేషన్లు పంచాయతీరాజ్ ఆక్ట్ ప్రకారంగా పదేళ్ల వరకు కొనసాగుతాయని ఆనాటి ప్రభుత్వం తీర్మానం చేసింది. నేడు కాంగ్రెస్ పాలనలో త్వరలో జరగనున్న ఈ ఎన్నికల్లో పైన తెలిపిన రిజర్వేషన్లు మార్పులు జరుగుతాయా లేక అలాగే ఎన్నికలు నిర్వహిస్తారా అనేది రాజకీయ పార్టీ నాయకుల్లో సందేహం నెలకొంది. ప్రస్తుతం పార్లమెంట్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పార్లమెంటు ఆమోదించటంతో ఈ స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లు అమలు చేస్తే పైన తెలిపిన పంచాయతీల్లో రిజర్వేషన్లు చాలా వరకు తారుమారు అయ్యే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీల రహితంగా జరిగే ఈ ఎన్నికలకునోటిఫికేషన్ ఇవ్వక మునుపే గ్రామపంచాయతీలో ఏకగ్రీవంగా ఎన్నుకునే విధంగా అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులు , ఇప్పటినుండే ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆ పార్టీ వర్గాల నుండి తెలిసింది.



# భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం లెక్కింపు

**-సుమారు రూ.2 కోట్ల చేరువలో ఆదాయం**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలోని హుండీల ద్వారా సమకూరిన ఆదాయాన్ని గురువారం దేవస్థానం ఆవరణంలో గల చిత్రకూట మండపంలో కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. శ్రీస్వామి వారి హుండీ ఆదాయం రూ.1,97,79,049లు సమకూరాయని తెలిపారు. అదేవిధంగా బంగారం 65 గ్రాములు, వెండి 1500 గ్రాములు వచ్చాయని వెల్లడించారు. హుండీ ఆదాయాన్ని చివరిసారిగా గత నెల మే 6వ తేదీన లెక్కించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం...

**- కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**- జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం క్రైం, జూన్ 26 – ప్రభాతవార్త:




అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి కొత్తగూడెం క్లబ్ వరకు భారీ ర్యాలీని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కొత్తగూడెం క్లబ్‌లో భారీ సంఖ్యలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు,స్థానికులను ఉద్దేశించి సమావేశాన్ని ఏర్పాటుచేసి మాదకద్రవ్యాల వలన కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణగౌడ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, ఇతర అధికారులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముందుగా వారు మాట్లాడుతూ .. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే చెడు పరిణామాలను గుర్తించాలని,గంజాయి,డ్రగ్స్ బారినపడి యువత తమ అమూల్యమైన జీవితాలను కోల్పోతున్నారని అన్నారు.యువత మంచి లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేయలే కానీ డ్రగ్స్ కు బానిసలుగా మారకూడదని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలను కేవలం యాంటీ డ్రగ్ డే వారోత్సవాలలో భాగంగా కాకుండా నిత్యం అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు.మన జిల్లాను మాదకద్రవి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భావితరాలకు డ్రగ్ ఫ్రీ సమాజాన్ని అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి వంటి ఇతర మాదా ద్రవ్యాలను విక్రయించినా, అక్రమ రవాణా చేసినా, వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించవలసిందిగా సూచించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ యాంటీ డ్రగ్ సోల్జర్ గా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,ఎక్సైజ్ డిఎస్పీ కరంచంద్,బిల్లా సంక్షేమ అధికారిని లెనినా కుమారి, కొత్తగూడెం ఎఫ్‌డీవో కోటేశ్వరరావు,కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, కొత్తగూడెం పట్టణ,పరిసర ప్రాంతాల్లోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన డి.ఎం.ఈ. బృందం





**ఖమ్మం, జూన్ 26, ప్రభాతవార్త :**

ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర సంచాలకులు డా. నరేందర్ కుమార్, గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇందిర ఆధ్వర్యంలో డి.ఎం.ఈ. బృందం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి, అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు.గతంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ కళాశాలలను ఆన్ లైన్ విధానంలో స్టాండర్డ్స్ ను పరిశీలించి తగిన సూచనలు అందించేవారని, ఇప్పుడు కళాశాలల నిర్వహణలో ప్రభుత్వానికి ప్రజల నుండి అనేక ఫిర్యాదులు రావడం వల్ల రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు ప్రత్యక్షంగా మెడికల్ కళాశాలను సందర్శించి కళాశాల లో వసతులు, సౌకర్యాలు, సిబ్బంది, నిర్వహణ పరమైన అన్ని విభాగాలను పరిశీలించి జిల్లా కమీటి ఆధ్వర్యంలో పరిశీలించిన విషయాలను అంతర్గత సమావేశం ద్వారా సమీక్షిస్తారు.గురువారం డి.ఎం.ఈ. రాష్ట్ర బృందం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలోని అన్ని విభాగాధిపతులను కలిసి ఆ విభాగం ఎలా వుంది, విభాగ రూం, ఫర్నీచర్ మొదలైన వాటి పరిస్థితి ఎలా వుంది, తగినంత సిబ్బంది వున్నారా, వాటర్, ఎలక్ట్రీసిటీ, శానిటేషన్ విషయాలు అన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది నుండి కూడా సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.వైద్య కళాశాలకు సంబంధించిన అన్ని వివరాలను కళాశాల ప్రిన్సిపాల్, బాధ్యతా యుతమైన ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించగా, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందం తమ పరిశీలనలో వచ్చిన విషయాలను వివరించారు. మరిన్ని సదుపాయాల కోసం విస్తృతంగా చర్చించారు.రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందంతో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి. కళావతి బాయి, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సృజన తదితరులు వున్నారు.




## ఇన్సూరెన్స్ షోరూంల సిండికేట్ దందా

**- మోసపోయిన వాహనదారుడు**

**ఖమ్మం, జూన్ 26, ప్రభాతవార్త:**




ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ ద్వారా ఆ కుటుంబానికి న్యాయం జరుగుతుందని వాహనం కొనుగోలు చేసే ప్రతి ఒక్కరూ ఆయా వాహనాల పేరు మీద ఇన్సూరెన్స్ చేయించుకోవడం ఆనవాయితీ. కానీ వాహనం కొనుగోలు చేసిన షోరూం ఇన్సూరెన్స్ కంపెనీ సిండికేట్ అయి వాహనదారులను మోసం చేస్తే వారి బాధ వర్ణనాతీతం. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం వల్లపురం రావిచెట్టు గ్రామాని చెంది వ్యవసాయ కూలీ చేసుకునే కొప్పెర వెంకటేశ్వర్లు తన భార్య పేరు మీద టాటా మోటార్ కంపెనీకి చెందిన డీసీఎం వ్యాన్ ను ఖమ్మం నగరం శ్రీశ్రీ సర్కిల్లోని ఓ షోరూంలో కొనుగోలు చేసి మూడు నెలల తర్వాత ప్రమాదం జరిగితే కొనుగోలు చేసిన షోరూం ఇన్సూరెన్స్ కంపెనీ సిండికేట్ అయి మోసం చేశాయని ఖమ్మం ప్రెస్ క్లబ్ లో తన ఆవేదనను వ్యక్తం చేశాడు. గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొప్పెర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జూన్ 3, 2024న రూ.35 లక్షలకు ఖమ్మం లోని ఓ షో రూమ్ లో టాటా కంపెనీకి చెందిన డీసీఎం (టిజి 29టి0901) (మోడల్ 1916) ను రూ. 31.21 లక్షల ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ తో కొనుగోలు చేశానని తెలిపాడు. 3 నెలల అనంతరం ఆంధ్రప్రదేశ్ ఒంగోలు దగ్గర సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదం జరిగితే సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీకి సమాచారం ఇచ్చి, తెలియజేశాను అన్నారు. ఒంగోలులోని షోరూమ్ కు వాహనాన్ని తరలించి దానిని బాగు చేయుటకు షోరూ ద్వారా రూ 1.35 లక్షల రూపాయలు కట్టించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. 45 రోజులలో రిపేర్ చేయిస్తానని సుమారు పది నెలలు అక్కడే ఉంచుకొని ఇన్సూరెన్స్ డబ్బు క్లైమ్ చేసుకొని ఇబ్బందులు గురి చేశారని వాపోయాడు. నెలకు రూ. 51,500లు కడుతున్నా కానీ ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్, షోరూమ్, ఖమ్మం షోరూం సిండికేట్ అయ్యి తనకు తీవ్ర అన్యాయం చేశారని, మానసికంగా శారీరకంగా ఆర్థికంగా ఎంతో నష్టపోయానని తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. ఈ విలేకరుల సమావేశంలో భార్య వరలక్ష్మి నాగయ్య బుద్ధి వెంకన్న నరేష్ పాల్గొన్నారు.

# 42 శాతం బి.సి. రిజర్వేషన్‌తో ఎన్నికలు నిర్వహించాలి

**- ఆర్.జే.సి కృష్ణ**

**ఖమ్మం జూన్ 26, ప్రభాతవార్త:**

ప్రభుత్వం 42 శాతం బి.సి. రిజర్వేషన్ తో స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని హామీ ఇచ్చి, హైకోర్టు ఆదేశాల పేరుతో ఎన్నికలు నిర్వహించాలని అనుకోవటం సరియైనది కాదని, సత్వరమే అఖిలపక్ష లతో బేటీ ఏర్పాటు చేసి కేంద్రంపైవత్తిడి తేవాలని బి.సి. ఎక్టుక్యూటివ్ సమావేశంలో ఆర్.జే.సి. కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా కూరాకుల నాగభుషణం మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ తో ఎన్నికలు నిర్వహించకపోతే కాంగ్రేస్ తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు.బొమ్మా రాజేశ్వరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ పేరుతో గతంలో 23 శాతం ఇవ్వగా ఇప్పుడు అది కూడా నష్టపోయే పరిస్థితి వచ్చిందని, కాబట్టి బి.సి.లు అందరు ఒకే తాటి పైకి వచ్చి 42 శాతం రిజర్వేషన్ పట్టుపట్టి సాధించాలని తెలిపారు.ఈ



కార్యక్రమంలో బి.సి. సంఘం నేతలు పాల్గొన్నారు.

## నేడు జాబ్ మేళా

**- జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**- అపోలో ఫార్మసీలో 100, భారత్ హ్యుందాయ్‌లో 10 ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**

**ఖమ్మం, జూన్ 26, ప్రభాతవార్త:**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం అపోలో ఫార్మసీ, భారత్ హ్యుందాయ్ లో ఉద్యోగాలు కల్పించుటకు నేడు (జూన్ 27) శుక్రవారం న ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్, ఖమ్మంలో పని చేసే విధంగా అపోలో ఫార్మసీలో ఫార్మాసిస్ట్, ట్రైనీ ఫార్మాసిస్ట్ గా పని చేయుటకు డి ఫార్మసీ / బి ఫార్మసీ / ఎం ఫార్మసీ (పి.సి.ఐ.) అర్హత గలవారు, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైనీ అసోసియేట్ పోస్టులకు పదవ తరగతి అర్హత గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 11 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు.భారత్ హ్యుందాయ్ ఖమ్మంలో కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ అండ్ ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్ ఉద్యోగాల ఖాళీలకు ఏదైనా డిగ్రీ అర్హత గల యువతీ, యువకులు అర్హులని ఎంపికైన వారికి వేతనం 10 వేల నుండి 18 వేల వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం దాదాపు 110 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, 1835 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎస్సై నాగ బిక్షం

**సారపాక, జూన్ 27, ప్రభాతవార్త:**

ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సారపాక లోని బ్రిలియంట్ కళాశాల లోని విద్యార్థులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బూర్గంపహాడ్ అదనపు ఎస్సై నాగ బిక్షం పాల్గొని డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడానికి విద్యార్థులు ,యువత ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండ కోరారు. మాదక ద్రవ్యాలకు , చెడు వ్యసనాలకు బానిసైన బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని కోరారు.ముఖ్యంగా సమాజంలో మాదకద్రవ్యాల బారిన పడి



యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నదని అన్నారు. డ్రగ్స్ వల్ల కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. డ్రగ్స్ కు, గంజాయికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా విద్యార్థులు యువత ప్రజలు డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు. విద్యార్థులకు అవగాహన సదస్సు ను ఏర్పాటు చేసిన మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ కళాశాల చైర్మన్ డైరెక్టర్ డాక్టర్ బి ఎన్ ఆర్, కళాశాల అధ్యాపకులు కార్తీక్ , వరప్రసాద్, నరేష్, లక్ష్మీనారాయణ ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి, బూరం నవీన్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 100 ఏళ్ల చరిత్రలో ఎన్నో పోరాటాలు, త్యాగాలు

## - సమానత్వంకోసమే కమ్యూనిజం పోరాటం

## - సీపీఐ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే.సాబీర్‌పాషా

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26 :**

సీపీఐ పార్టీ 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నామని, సమ సమాజ స్థాపన జరగాలని సమానత్వం రావాలని, అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టులదని ఆపార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే.సాబీర్‌పాషా అన్నారు. ఆయన గురువారం మణుగూరులోని కిన్నెరా కళ్యాణ మండపంలో చింతల దశరథం, దుబ్బాక నిర్మల, బాడిశ సతీష్‌ల అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ మణుగూరు మండల, పట్టణ మహాసభలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. దోపిడీ వర్గానికి వ్యతిరేకంగా, పీడిత ప్రజలకు అండగా కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందన్నారు. 100 సంవత్సరాల సీపీఐ పార్టీ చరిత్రలో సుధీర్ఘ పోరాటాలు చేసి ఎన్నో సవాళ్లు ఎదుర్కొని దున్నేవానికి భూమి కావాలనే నినాదంతో పెట్టుబడిదారులు, భూస్వాములపై తిరుగుబాటుచేసి వేలాది ఎకరాల భూములు పేద ప్రజలకు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీదన్నారు. ఈ పోరటాల్లో ఎంతో మంది నాయకులు ప్రాణత్యాగాలు చేశారన్నారు. పేద ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టు పార్టీలపై కేంద్రప్రభుత్వం కక్షసాధింపులకు పాల్పడుతూ అణచివేత ధోరణి అవలంభిస్తుందన్నారు. సీపీఐ నాయకులపై, ప్రజాస్వామ్య వాదులు, పౌరహక్కుల నాయకులపై అక్రమకేసులు నమోదు చేస్తున్నారని దీన్ని సీపీఐ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు



కృషిచేయాలని పిలుపునిచ్చారు. తొలుత సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మికుమారి, మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఆర్.లక్ష్మినారాయణ, ఎస్కే.సర్వర్, ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచి కార్యదర్శి నాయకులు వై.రాంగోపాల్, సోందె కుటుంబరావు, రాయల భిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, బోలగాని సమ్మక్క, దుబ్బాక నిర్మల, కొత్తపల్లి సీతారాములు, రామనర్సయ్య, మేకల ఈశ్వర్, తోట రమేష్, జక్కుల రాజబాబు, వజ్జా వెంకటేశ్వర్లు, పాయం లక్ష్మయ్య, ఎడారి రమేష్, కణితి సత్యనారాయణ, పులిగల రమేష్, సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సమిష్టికృషితో పనిచేసి ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవాలి

## - మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి సంస్థ డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26 :**

అధికారులు, ఉద్యోగులు, సూపర్వైజర్లు సమిష్టి కృషిచేసి, రక్షణ సూత్రాలు పాటిస్తూ 2025-26 సంవత్సరపు ఏరియా నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియాలో పర్యటించి జీఎం కార్యాలయంలోని సమావేశమందిరంలో అన్నివిభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, ఉద్యోగుల సంక్షేమం, సీఎస్ఆర్‌లపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యంత్ర సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి ఉద్యోగి 8గంటల పనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడేలా కృషిచేసి లక్ష్యాన్ని చేరుకోవాలని



సూచించారు. అదేవిధంగా ఏరియాలో సంక్షేమ కార్యక్రమాలు, సింగరేణి ఆస్పత్రి సౌకర్యాలు, సింగరేణి హైస్కూలు, ఎంఎన్‌జీ ఓసీ విస్తరణ అనుమతులు తదితర అంశాలపై చర్చించారు. తొలుత ఏరియా జీఎం దుర్గం రామచందర్, సంబంధిత అధికారులతో కలిసి ఏరియాలోని పీకేఓసీ-2, ఓసీ-4 గనులను సందర్శించి బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీకేఓసీ పీవో లక్ష్మిపతిగౌడ్, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, మణుగూరు ఓసీ పీవో ఆర్.శ్రీనివాసచారి, కె.చంద్రశేఖర్, ఏజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, డీజీఎం(ఫైనాన్స్) ఎం.అనురాధ, ప్రాజెక్టు ఇంజనీరు వీరభద్రుడు, ఓసీ-2 మేనేజర్ సురేష్‌కుమార్, ఓసీ-4 మేనేజర్ రమణారెడ్డి, ఇన్‌చార్జి సెక్యూరిటీ ఆఫీసర్ నాగరమేష్, ఎస్‌వోటూ డైరెక్టర్ సుశీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# నకిలీ విత్తనాలను అరికట్టాలి

## - సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26 :**

మణుగూరు సబ్‌డివిజన్‌లో నకిలీ విత్తనాలను అరికట్టాలని, నకిలీలు విక్రయించే ఫెర్టిలైజర్‌షాపుల యజమానులపై సంబంధిత చర్యలు తీసుకోవాలని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన గురువారం స్థానిక శ్రామిక భవన్‌లో పల్లపు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నకిలీ విత్తనాల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మణుగూరు మండలంలో పత్తి, వరి, మిరప పంటలు చేగుచేసే సుమారు 700మంది రైతులు ఉన్నారని, కల్తీ విత్తనాలతో పంట సాగు ముందుకు సాగడం లేదన్నారు. అధిక పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పంట చేతికి వచ్చే సమయంలో తీవ్ర నష్టాలపాలవుతున్నారని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో కల్తీ



విత్తనాలు విచ్చలవిడిగా అమ్ముతున్న ఫెర్టిలైజర్ షాపులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సీనియర్ నాయకులు కొడిశాల రాములు, పిట్టల నాగమణి, దోమల లెనిన్‌బాబు, కొండ్రు గౌరి, ఉప్పుతల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




# ఓసీ-4 కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఓసీ-4 కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మేనేజర్ రమణారెడ్డికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ మాట్లాడుతూ.. సత్వరమే కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆదోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామనర్సయ్య, మేకల ఈశ్వరరావు, పుల్లారావు, నంబూరి శ్రీనివాస్, ఆవుల నాగరాజు, శ్రీనివాస్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## - సింగరేణి డైరెక్టర్(పా)కు ఐఎన్‌టీయూసీ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 26 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ డైరెక్టర్(పా) గౌతమ్‌పోట్రుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ బ్రాంచి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

## - కొమరం కాంతారావు

**కరకగూడెం, ప్రభాతవార్త:**



మండలంలోని వలస ఆదివాసిలకు డోలీ మోతల కష్టాలు తీరనీ వ్యథ గానే కొనసాగుతున్నాయని సీపిఎం పార్టీ మండల కన్వీనర్ కొమరం కాంతారావు విమర్శించారు .వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనీ వారు తీవ్రంగా దుయబట్టారు. వారిని ఓటు బ్యాంకు గానే చూస్తున్నారనీ కనీస సౌకర్యాలు విద్యా, వైద్యం లాంటివి కూడా తీరని మిథ్య గానే కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .30 సంవత్సరాల క్రితం పొట్ట చేత పట్టుకుని ఈ ప్రాంతానికి వలస వచ్చి స్థిర జీవనం కొనసాగిస్తున్నారు. అయినా వారు ఈ దేశ పౌరులేననీ వారన్నారు ,వారికీ ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించడంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం లో తీవ్రంగా వివక్షత చూపుతున్నారనీ వాపోయారు. తక్షణమే ఆయా గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

# కరెంట్‌తో.. జర పైలం...!!

- కంటికి కనపడని విద్యుత్‌తో జాగ్రత్త
- విద్యుత్ ప్రమాదాల పట్ల అత్యంత జాగ్రత్త వహించాలి
- తెగిపడిన, వేలాడుతున్న తీగెలను ముట్టుకోవద్దు
- రైతులు, ప్రజలకు ఎస్‌ఈ మహేందర్ సూచనలు

**కొత్తగూడెం, జూన్ 26 - ప్రభాతవార్త:**

విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు విద్యుత్ ప్రమాదాల పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్, జి.మహెందర్ స్పష్టం చేశారు. రైతులు, వినియోగదారులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో చేయకూడదని వివరించారు. కంటికి కనపడని విద్యుత్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతి వైర్లలో కరెంట్ ప్రసారం అవుతుందన్న అవగాహనతో మెలగాలని అన్నారు.

1. తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు, ప్రమాదకరంగా ఉన్నటువంటివి గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి టీజీఎన్‌పీడీసీఎల్ టోల్ ఫ్రీం నంబర్ 1912 ద్వారా తెలియచేయగలరు.
2. ఇండ్లలో బట్టలు ఆరవేసే జి.ఐ దండెము/ వైర్ల వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని , తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాలను నియంత్రించవచన్నారు. అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక స్థంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.
3. పశువుల యాజమానులు మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు, స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు . ఒక వేళా కరెంట్ వైర్లు కింద పడి ఉంటె కాపరి వాళ్ళు గమనించి పశువులను వాటిని తాకకుండా అప్రమత్తం చేయాలనీ కోరుతున్నామన్నారు.
4. ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి మరియు నాణ్యమైన ప్లగ్గులు మరియు సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించండి.
5. సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరడమైనది.
6. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు.
7. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం.
8. వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల, నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు/మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు.
9. ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు.
10. వ్యవ సాయ పంపుసెట్లను, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు మరియు ఫుట్ వాల్వ్ తాకడం అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చు.
11. రైతులు, వినియోగదారులు స్వయంగా చిన్న మరియు పెద్ద కరెంట్ పనులను సొంతంగా చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, చాల బాధాకరమని, అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు.
12. విద్యుత్ కంచెల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కావున రైతులు అప్రమతంగా ఉండాలని, ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని కోరుతున్నాము.
13. విద్యుత్ కంచె ఏర్పాటు చేయడం చట్ట రీత్యా నేరం అని ఆయా రైతులకు తెలుపగలరు.
14. విద్యుత్ సిబ్బంది చేయదగిన పనులు అనగా, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం మరియు కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం.
15. వ్యవసాయ మోటార్లకు, గృహాలలో నాణ్యత గల,అతుకులు లేని సర్వీసు వైరును మాత్రమే ఉప యోగించండి.
16. గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్, సబ్ ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్‌ను సంప్రదించి వారి సేవలను పొందండి.

ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన టీజీఎన్‌పీడీసీఎల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలని కోరారు.

# కొత్తగూడెం హెడ్ పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవ కేంద్రం ప్రారంభం..

**కొత్తగూడెం టౌన్, జూన్ 26 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం హెడ్ పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవా కేంద్రంను నేటి నుండి ప్రారంభిస్తున్నట్లు కొత్తగూడెం పోస్ట్ మాస్టర్ ఎన్ వి ఎల్ ప్రసన్న తెలియజేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఆధార్ కార్డు లలో తప్పుల సవరణలు, కొత్త ఆధార్ కార్డులను నమోదు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి సవరణకు రుసుము రూ.50/ నుండి 100/ వరకు చెల్లించాలని తెలియజేశారు.. పోస్ట్ ఆఫీస్ పని చేయు సమయములలో మాత్రమే పని చేస్తుందని తెలియజేశారు.

# జిల్లా డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు సేవలు అమోగం



**కొత్తగూడెం, జూన్ 26 - ప్రభాతవార్త:**

భద్రాద్రి జిల్లాలోని ఇంటర్మీడియట్ విద్యావిధాన పర్యవేక్షణ, కళాశాలల మెరుగైన నిర్వహణ, మంచి ఉత్తీర్ణతా శాతానికి కృషి చేసినందుకు గాను జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు ను ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య ప్రశంసించారు. జిల్లాలో విద్యా ప్రమాణాలను పెంచడానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి డిఐఈఓ చేస్తున్న కృషిని కమిషనర్ కృష్ణ ఆదిత్య కొనియాడారు.

# పిల్లలకు మదకద్రవ్యల గురించి ఆవగాహన కల్పించాలి : సఖీ రమాదేవి




**కొత్తగూడెం టౌన్, జూన్ 26 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మిదేవిపల్లి మండలం లోని శ్రీ రామ చంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అంతర్జాతీయ మదకద్రవ్యల వ్యతిరేక దినోత్సవం ను పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫొండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు రమాదేవి ప్రసంగిస్తు డ్రగ్స్ గురించి పాఠశాల్లో పిల్లలకు పూర్తి స్థాయిలో ఆవగాహన కల్పించాలని, ఈ మదకద్రవ్యల బాధితులు ఈ మధ్య కాలంలో ఎక్కువగా మైనర్ పిల్లలే ఉంటున్నారని, ఆభం శుభం తెలియని పసి పిల్లలకు చాక్లెట్ల రూపంలో ఈ డ్రగ్స్ కు అలవాటు చేస్తూన్నరని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు భాధ్యత గా ప్రతి బిడ్డ పై ప్రత్యేక శ్రద్ధ చూపడం ద్వారా పిల్లలను ఈ మదకద్రవ్యల బారీ నుండి కాపాడుకునేందుకు ఆవకాశం ఉంటుందని తెలిపారు. సమాజంలో లో ఈ మదకద్రవ్యల బాధితులను గుర్తిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. మదకద్రవ్యల బాధితులకు రిహబిలేషన్ సెంటర్లో పూర్తి స్థాయిలో చికిత్సలు అందించి వారిని తిరిగి సామాన్య స్థితిలో తెచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సదుపాయాలు కల్పించాయని తెలియ చేశారు. మదకద్రవ్యల భాదిత కుటుంబలు భయపడాల్సిన అవసరం లేదని, భాదితులకు మనోధైర్యం ఇచ్చి రిహబిలేషన్ సెంటర్ లో చేర్చాలని, డ్రగ్స్ రహిత భారత దేశాన్ని నిర్మించేందుకు ప్రతి పౌరుడు భాధ్యత గా పని చేయలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్ తులసి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, భోదనేతర సిబ్బంది, విధ్యార్ధిని విధ్యార్ధులు పాల్గొన్నారు.

# నాటి ఎమర్జెన్సీని తలపిస్తున్న మోడీ పరిపాలన

### -నాడు,నేడు పాలకులకు కమ్యూనిస్టులే లక్ష్యం- సిపిఎం



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

1975 సంవత్సరంలో దేశాన్ని పరిపాలిస్తున్న ఇందిరా గాంధీ నిరంకుషత్వంగా ఎమర్జెన్సీ రూపంలో ప్రజాస్వామ్యాన్ని హరించి 50 ఏళ్ల అవుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు అన్నారు. సిపిఎం 20వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో డి.సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ప్రసంగించారు. నిర్బంధాలతో, నిరంకుశత్వంతో అధికారాన్ని కాపాడుకోగలమని ఇందిరా గాంధీ భావించిందని, కమ్యూనిస్టు నాయకులను ప్రధానంగా సిపిఎం నేతలపై నిర్బంధాన్ని ప్రయోగించి జైల్లో పెట్టి చిత్రహింసలకు గురిచేసిందని అన్నారు. నాడు ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున ఉద్యమించిన ఫలితంగా 77లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఇందిరా గాంధీ ఘోరమైన ఓటమి చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఆనాడు ఎమర్జెన్సీకి మద్దతు పలికిన ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు నేడు సంవిధాన్ హత్య దివస్ (రాజ్యాంగ హత్యా దినం) గా జూన్ 25న కార్యక్రమాలు చేపట్టడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. వాస్తవానికి మోడీ పాలనలో నేడు మనం చూస్తున్నది ఎమర్జెన్సీ నాటి నిరంకుశత్వపు పోకడలే అని అన్నారు. మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన రచయితలు, జర్నలిస్టులు,విద్యార్థులు, రాజకీయ ప్రత్యర్థులపై ఉపా చట్టం పేరుతో గొంతు నొక్కుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులను భయపెట్టడానికి,ఒత్తిడికి గురి చేయడానికి రాజ్యం చేతిలో ఉన్న సిఐడి,ఈడి తదితర ప్రభుత్వ సంస్థలను ఉపయోగిస్తుందని అన్నారు. ఫెడరలిజాన్ని దెబ్బతీస్తూ రాష్ట్రాల హక్కులను కాల రాస్తుందని, దేశంలో మత ఘర్షణలు సృష్టించి లౌకిక విలువలను దెబ్బతీస్తోందని అన్నారు. నాడు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటించి నిరంకుశంగా పాలిస్తే నేడు నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఎమర్జెన్సీని తలపించేలా రాజ్యాంగాన్ని దెబ్బతీస్తూ నిరంకుశంగా పరిపాలన చేస్తుందని ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి మతతత్వ నయా ఫాసిస్టు విధానాలను అమలు చేస్తోందని అన్నారు. నేడు బిజెపి అమలు చేస్తున్న నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు ఐక్యంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి డి రామకృష్ణ సభ్యు రాంబాబు, లక్ష్మీకాంత, రాధా చిట్టెమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27న హైదరాబాదులో జరిగే ధర్నాను విజయవంతం చేయండి!

### -టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రాజు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను ప్రతిఘటిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27న హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజు ఉపాధ్యాయులకు, విద్యాభిమానులకు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులనే పర్యవేక్షణ బాధ్యత అప్పగించే విధానాన్ని పునరాలోచించి డీఈఓ, డిప్యూటీ డీఈఓ , మండల విద్యాధికారులను నియమించి పర్యవేక్షణను బలోపేతం చేయాలని, డిప్యూటెషన్లను రద్దుచేసి అవసరమైన ఉపాధ్యాయులను నియామకం చేయాలని, విద్యా ప్రైవేటీకరణను, కార్పోరేటీకరణను పెంచే, విద్యపై రాష్ట్ర ప్రభుత్వ స్వతంత్రతను తగ్గించే జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయరాదని, పాఠశాల విద్యా వ్యవస్థను ధ్వంసం చేసే విధానాన్ని మానుకోవాలని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20 నిధులు విద్యకు కేటాయించాలని, రాష్ట్రంలో విదేశీ మరియు ప్రైవేటువిశ్వవిద్యాలయాలను అనుమతించకూడదని, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో తెచ్చిన 25 జీవో నిబంధనలను రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ సెమీరెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని, నియోజకవర్గానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ప్రతిపాదన వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగంలో ఉన్న 30 వేల పాఠశాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని, అన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రమాణాలు గల పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి అందుకు సుశిక్షితులైన ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నాను ను నిర్వహిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో దుమ్ముగూడెం మండల ప్రధాన కార్యదర్శి బి. రవి తదితరులు పాల్గొన్నారు.

## యుడైస్‌లో విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి

అశ్వారావుపేట రూరల్, జూన్ 26 ప్రభాతవార్త:





విద్యార్థుల వివరాలను యుడైస్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పి హరిత పేర్కొన్నారు. గురువారం కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఆమె విద్యార్థుల సామర్థ్యాలను, హాజరును రికార్డులు పరిశీలించారు. యుడైస్ లో ప్రతీ విద్యార్థి ఉండేలా చూసుకోవాలని, ఫేస్ రికగ్నిషన్ యాప్ ద్వారా ప్రతి విద్యార్థి హాజరును 10 గంటల లోపుగా నమోదు చేయాలని అన్నారు. మధ్యాహ్నభోజన హాజరును కూడా యాప్ లో నమోదు చేయాలని అన్నారు. మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని వంట ఏజెన్సీ వారికి తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, వర్క్ బుక్స్ ను పంపిణీ చేసారు. వీరితోపాటు సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివిసత్యనారాయణ, లీలావతి, శారద తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

దమ్మపేట, జూన్ 26 ప్రభాతవార్త:



కార్మిక కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ కోరారు. సమ్మె జయప్రదంకై గురువారం పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు, వాణిజ్య దుకాణాలు జిసిసి హమాలి అడ్డా లలో విస్తృత కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ ఆనాడు కార్మిక వర్గం వీరోచిత పోరాటాలు, బలిదానాలు ఫలితంగానే 8గంటల పని విధానం నేటికీ అమలు అవుతుందని, వారి త్యాగ ఫలితమే కార్మిక ఉద్యోగ వర్గానికి చట్టబద్ధ సౌకర్యాలు వేతనాలు పెంపుకై సమ్మె చేసే హక్కు ఇలాంటివన్నీ వచ్చాయని అన్నారు. నేటి పరిస్థితులు ఆత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న నేపథ్యంలో కార్మికుల పనిగంటలు తగ్గించడానికి బదులు 12 గంటలు పని విధానం తీసుకురావడం అంటే కార్మిక వర్గాన్ని పూర్వపు బానిసత్వంలోకి తీసుకెళ్లడమేనని అన్నారు. తక్షణమే కార్మిక కోడ్‌లు ప్రతిపాదనను విరమించు కోవాలని కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మురహరి రఘు, సత్యం, సూరి, శ్రీను, వెంకటమ్మ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు జమ కావడం పట్ల

### - మంత్రి తుమ్మలను సన్మానించిన రైతు నాయకులు

దమ్మపేట, జూన్ 26 ప్రభాతవార్త:



రైతు భరోసా పథకం ద్వారా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడంతో దమ్మపేట మండలానికి చెందిన రైతు నాయకులు గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గండుగులపల్లి గ్రామంలోని మంత్రి నివాసానికి వచ్చిన రైతులు ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మంత్రి తుమ్మలతో మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ శాఖకు తుమ్మల నాగేశ్వరరావు మంత్రి కావడం ఎంతో ఆనందకరమని ఆయన అనుభవం, విజ్ఞానంతో వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతోందనీ ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులను అర్థం చేసుకునే నేతగా ఆయన నిలుస్తున్నారు అని పేర్కొన్నారు. రైతులకు మద్దతుగా వారి భవిష్యత్తు కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తున్న మంత్రి తుమ్మలపై రైతులు ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల రైతులతో మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమనీ, ప్రతీ రైతు ఇంటిలో ఆనందం నింపుతున్నామని, ప్రభుత్వం అందించే ప్రతి పథకం ఫలితంగా రైతులకు ఉపయోగం కలగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

## అటవీ జంతువుల వేటగాళ్లు అరెస్ట్

అన్నపురెడ్డిపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:





అన్నపురెడ్డిపల్లి మండలంలోని అడవి ప్రాంతంలో విద్యుత్ ఘాతకానికి గురై వెంకటాపురం గ్రామస్తులకు చెందిన ఎనిమిది గేదెలు మృతి చెందిన విషయం పాఠకులకు విధేయతమే. గేదెలు మృతికి కారకులైన ఇద్దరు వేటగాళ్లను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వెంకటాపురం గ్రామ శివారులో గల అటవీ ప్రాంతంలో విద్యుత్ షాక్తో గేదెలు చనిపోయినవని.వెంకటాపురం గ్రామస్తుడు మడి మురళీ. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.కొత్తగూడెం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎస్కై అబ్దుల్ రెహమాన్ ఆదేశాలతో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి సూచనలతో అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ చంద్రశేఖర్ దర్యాప్తు జరిపి. పెంట్లం గ్రామానికి చెందిన తాటి నాగేంద్రబాబు,తాటి నాగరాజులను వారి ఇళ్ళ వద్ద అరెస్టు చేసామని తెలిపారు.ముద్దాయిలు ఇద్దరు అటవి జంతువులను వేటాడేందుకు బైండింగ్ వైర్ ను ఉపయోగించి. అటవీ ప్రాంతానికి సమీపంలోని విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ కు కనెక్షన్ ఇచ్చి కొంత దూరం వరకు విద్యుత్ అమర్చారని. అమర్చిన బైండింగ్ వైర్కు గేదెలు తగిలి విద్యుత్ ఘాతకానికి గురై ఎనిమిది గేదెలు మృతి చెందినవని తమ దర్యాప్తులో తెలిందన్నారు.వేటగాళ్ల వద్ద నుండి నాలుగు కేజీల ఇనుప బైండింగ్ వైర్ ను ఒక కటింగ్ ప్లేయర్ 20 ఎదురు కర్రలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై చంద్రశేఖర్ తో పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావులను అధికారులు అభినందించారు.

### సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి హెచ్చరిక

అటవీ జంతువులను వేటాడటం నేరమని. విద్యుత్..ఇతరత్రా విధానాలతో అటవీ జంతువులను వేటాడితే కఠిన శిక్షలు ఉంటాయిన్నారు. ఇటువంటి పరిణామాలు పశువులకే కాదు మనుషుల ప్రాణా ప్రమాదాలకు దారితీస్తొందన్నారు.విద్యుత్ చట్టాన్ని అతిక్రమించి.చట్టవిరుద్ధంగా ప్రవర్తించే వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని. న్యాయస్థానంలో శిక్షా అర్హులైతారని హెచ్చరించారు.ప్రజలు అటవీ ప్రాంతాల్లో ఎవరినైనా అనుమానాస్పదంగా గుర్తిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

# అశ్వారావుపేట వార్త

## ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

### - ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట, జూన్ 26 ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని జగ్గారం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలపై విస్తృతంగా చర్చించడంతో పాటు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వ్యూహాత్మకంగా సిద్ధమవ్వాలంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్తున్నట్టు పేర్కొన్నారు. నాయకులతో మాట్లాడి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సీనియర్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్‌కి దూరంగా ఉండాలి

### - ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ

దమ్మపేట, జూన్ 26 ప్రభాతవార్త:




యువత డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని దుర్గంగొల్లగూడెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ పేర్కొన్నారు. గురువారం గొల్లగూడెంలో అంతర్జాతీయ నో డ్రగ్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే హానికర పరిణామాలను విద్యార్థినిలకు వివరించారు. డ్రగ్స్ మన జీవితాలను నాశనం చేస్తుందని కావున యువత శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే డ్రగ్స్‌కు దూరంగా ఉండలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపయ్య, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఐ పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

### - తప్పుడు పిర్యాదు పై చర్యలు సరికాదు: ఐద్వా

కారేపల్లి జూన్ 26 ప్రభాతవార్త: ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ పై సస్పెన్షన్ విధించటం విచారకమని దానిని వెంటనే ఎత్తివేయాయలని ఐద్వా కారేపల్లి మండల కార్యదర్శి కొండెబోయిన ఉమావతి డిమాండ్ చేశారు. గురువారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ భార్యను వేధిస్తున్న ఎన్ఆర్ఐ సంబంధికులు ఇచ్చిన తప్పుడు పిర్యాదు అందుకొని తక్షణమే సీఐను సస్పెండ్ చేయటం తప్పుడు సంకేతాలు ఇస్తుందన్నారు. బాధితురాలు శ్రావ్య తన భర్త నవీన్‌రెడ్డి పై పిర్యాదు చేస్తే దానిని విచారించటం, భార్యభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చే క్రమంలో నవీన్‌రెడ్డి తల్లిదండ్రులు పోలీసులకు సహకరించక పోగా సీఐ పై తప్పుడు పిర్యాదు ఇచ్చారన్నారు. తప్పుడు పిర్యాదుపై సీఐ ను ఉద్వేశపూర్వకంగానే సస్పెన్షన్ చేసినట్లు కనపడుతుందని ఆరోపించారు. సీఐ సస్పెండ్ చేయటంతో న్యాయం కోసం పోలీసు స్టేషన్ వెళ్లే మహిళలకు న్యాయం జరగదని అపోహ పడే అవకాశం ఉందన్నారు. పోలీసు ఉన్నతాధికారులు వెంటనే తప్పు సరిదిద్దే ప్రక్రియ చేపట్టాలని కోరారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు నడుం బిగించాలి: ఏసిపి రెహమాన్

**వైరా, జూన్ 26, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వైరాలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి రెహమాన్ మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత విద్యార్థులదేనని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని తెలుపుతూ భారతదేశ అభివృద్ధి నేటి బాలల మీదే ఉందని, రేపు సమాజానికి ఉద్యోగాలు, కలెక్టర్లు, పోలీసులు, టీచర్లు, సైంటిస్ట్‌లు తదితర వారందరూ నేటి విద్యార్థులు నుంచి తయారవుతారని తెలిపారు. విద్యార్థులు చెడు సావాసాలతో డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలకు అలవాటుపడుతున్నారని, దీనివలన సమాజం అశాంతికి గురవుతుందని వారు వ్యక్తిగతంగా జీవితాన్ని చాలా నష్టపోతారని తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్‌శాఖ వారు ఏర్పాటు చేసిన




వ్యాసరచన పోటీల్లో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన విద్యార్థినిలు పి.అప్ష, ఎం.రోజా, ఎం.అక్షితలకు ఏసిపి రెహమాన్ చేత పుస్తకాలు బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ ఎస్సై, స్థానిక ఎస్సై రామారావు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ కె.సురేష్, శ్రీకాంత్, ఈశ్వరరావు, స్థానిక హైస్కూల్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి,ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు నిర్మూలనకై భారీ ర్యాలీ

- చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి
- మాదకద్రవ్యాల నియంత్రణ సమిష్టి బాధ్యత
- ఎక్సైజ్ సిఐ, ఎంఈఓ, ఎస్ఐ

**కారేపల్లి జూన్ 26 ప్రభాతవార్త :**



విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న మాదకద్రవ్యాల నియంత్రణ సమిష్టి బాధ్యతని ఎక్సైజ్ ఎస్సై వసంత ఎంఈఓ జయరాజు ఎస్సై బి గోపీలు అన్నారు.డ్రగ్స్ నిర్మూలనపై పోలీస్ శాఖ ఎంఈఓ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులతో గురువారం కారేపల్లి ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు . డ్రగ్స్ మహమ్మారిని అంతంచేయాలని నినాదాలు చేస్తూ కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు జడ్పీహెచ్ఎస్ కారేపల్లి విద్యార్థులు పోలీస్ స్టేషన్ దగ్గరనుంచి సినిమా హాల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.మండల విద్యాశాఖ అధికారి డ్రగ్స్ నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల దృష్టిఅంతా జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధి తగంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులుఆకర్షితులు కావద్దని సూచిం చారు. గంజాయి, డ్రగ్స్కు అలవాటు పడితే మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పాడుచే స్తుందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకుదూరంగా ఉండాలన్నారు. మాదక ద్ర వ్యాల నిర్మూలన,గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా పోలీసు శాఖకృషి చేస్తుం దన్నారు. ఇందులో భాగంగానేవిద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలునిరంతరం నిర్వహిస్తామన్నారు. మత్తుకు బానిసకావడానికి అనేక కారణాలు ఉంటా యని, పరిసరాలప్రభావం, చెడు స్నేహితులు, సన్నిహితుల వల్ల చెడుమార్గా ల వైపు వెళ్లవద్దన్నారు ఈ. కార్యక్రమంలో ఎక్సేంజ్ సిబ్బంది ,కారేపల్లి హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్యాం ప్రసాద్ పాఠశాల సిబ్బంది, కేజీబీవీ పాఠశాల ఎస్ఓ ఝాన్సీ సౌజన్య, పాఠశాల సిబ్బంది, ఎం ఆర్ సి సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకు నడుం బిగించాలి

- సిఐ బి.తిరుపతిరెడ్డి, ఎస్ఐ బి.సాయికుమార్

**కామేపల్లి, జూన్ 26 ప్రభాతవార్త:**





మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో ప్రజలు భాగస్వామ్యం కావాల ని కారేపల్లి రూరల్ సీఐ బి. తిరుపతి రెడ్డి, స్థానిక ఎస్సై బి. సాయికుమార్ పిలుపునిచ్చా రు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం కామేపల్లి మండ లం కొత్తలింగాల క్రాస్ రోడ్ లో నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్ములన అవగాహన ర్యాలీని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ యువత పురోగతికి,భావి జీవితానికి అవరోధంగా నిలుస్తున్న మాద కద్రవ్యాలను సమాజం నుంచి సమూలంగా నిర్మూలించడా నికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పై అవగా హన కల్పించారు.మాదకద్ర వ్యాల వినియోగం పట్ల జరిగే నష్టాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచా రం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖకు చెందిన సిబ్బంది ఆదినారాయణ, శ్రీనివాస్,డి. అంజయ్య,జి.రమేష్,రత్నం, సంపత్, శంకర్, శ్రీ సాయి వివేక భారతి స్కూల్ కరస్పాండెంట్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పగిడిపల్లి ప్రభాకర్,శంకర్, దేగల రాంబాబు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు రహిత సమాజాన్ని నిర్మిద్దాం...

- ఎస్సై సూరజ్

**కొణిజర్ల జూన్ 26 ప్రభాతవార్త :**




సామజిక అవగాహన తోనే మత్తు రహిత సమాజాన్ని నిర్మించవచ్చని స్థానిక కొణిజర్ల ఎస్సై జి సూరజ్ అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రామంలో స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలన ర్యాలీని స్థానిక కొణిజర్ల ఎస్సై జి సూరజ్ ప్రారంభించి, నిర్వహించినారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ భావితరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే ప్రతి ఒక్కరికి మాదకద్రవ్యాలు వాటి దుష్పరిణామాలపై సామాజిక అవగాహన కలిగిఉంటేనే మత్తు రహిత సమాజాన్ని నిర్మించుకోవచ్చని. అట్టి లక్ష్య సాధనలో యువత ప్రధాన భాగస్వాములై ముందడుగు వేసి ప్రజల్లో మత్తు రహిత చైతన్యాన్ని రగిల్చాలని పిలుపునిచ్చారు. నేటి సమాజంలో గుట్కా, గంజాయి, ఆల్కహాల్ తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడి, ఆరోగ్యం పాడు చేసుకోవడమే కాకుండా, వారిలో నేరమయ స్వభావం పెరిగి నేరాలకు పాల్పడుతున్నారని, చాలా వరకు నేరస్తులు డ్రగ్స్ ఆధారిత మత్తు పానీయాలు తీసుకునే వారే అత్యధికంగా ఉన్నారని తెలిపారు. ప్రధానంగా యువత చెడు వ్యసనాలు వదిలి,ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలకు చేరుకొని , సమాజ ప్రగతికి పాటుపడాలని ఆకాంక్షించారు.ఇట్టి మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీలో పోలీస్ సిబ్బంది తో పాటు సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## మాదక ద్రవ్యాలపై అవగాహన

**తల్లాడ, జూన్ 26, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని మంగాపురం, మిట్టపల్లి, రామానుజవరం గ్రామాలలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణ, వినియోగంపై గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పినపాక ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ విజయ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు గంజాయి, మార్ఫిన్, కొకైను వంటి మూత పదార్థాలకు ప్రజలు, విద్యార్థులు అలవాటు పడటం వలన వారు వాటికి బానిసలై తమ బంగారు భవిష్యత్తును కోల్పోవాల్సి ఉంటుందన్నారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారు వివేకం కోల్పోయి వారు అనేక సంఘ విద్రోక చర్యలకు పాల్పడతారన్నారు. వారు తమ యొక్క మానసిక స్థితిని కోల్పోయి సమాజంలోని వ్యక్తులకు గాని లేదా వారికి గాని హాని చేసుకోవడానికి వెనుకా ముందు ఆలోచించరన్నారు. వీటి రవాణాకు, పాల్పడిన లేదా వాటి స్వీకరణకు అలవాటు పడినా వారిని ప్రభుత్వం వారు కఠిన శిక్షలు విధిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వాడకానికి, రవాణకు దూరంగా ఉంటామని ప్రజల చేత ప్రమాణం చేయించారు.

## విపత్తులు ఎదుర్కొనేందుకు సిద్ధం ఉండండి

- సమీక్షా సమావేశంలో తహశీల్దార్, ఎంపిడిఓ

**తల్లాడ, జూన్ 26, ప్రభాతవార్త**

వర్షాకాంలో విపత్తులు సంభవించే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అందరు సమిష్ఠిగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని తహశీల్దార్ వి. సురేష్‌కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ, అంగన్‌వాడీ, ఉపాధి సిబ్బంది, రెవెన్యూ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ విపత్తులు చెప్పి రావని, అధికారులందరూ గ్రామాల్లోనే ఉండి ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో తీసుకోవాల్సిన చర్యలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ స్టాలిన్, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, తల్లాడ పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.







## చదువుల తల్లికి కమ్మ సేవా సమితి ఆర్థిక చేయూత...

**సత్తుపల్లి జూన్ 26 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గుడిపాడు రోడ్లో నివాసం ఉంటున్న గిరిజన యువతి రాజని భార్గవి చదువుల్లో సరస్వతి పుత్రిక గా వెలుగొందుతున్న యువతకి ఆర్థిక స్తోమత లేక ముందుకెళ్లాక పోతుంది. రాజిని భార్గవికి ఇటీవల మెడిసిన్ లో సీటు రావడం జరిగినది ఈ విషయం తెలుసుకున్న అమెరికాలో ఉంటున్న కమ్మ సేవా సమితి ముందుకొచ్చి ఆ పాప విద్యాభ్యాసం కొరకు సత్తుపల్లి నాగార్జున పూర్వ విద్యాలయం అధినేత మట్ట అజయ్ వారి విద్యార్థులు అమెరికా నుండి 55 వేల రూపాయలు సత్తుపల్లి కమ్మ సేవాసమితి బాధ్యులు చల్లగుండ్ల నరసింహారావు నాయుడు వెంకటేశ్వరరావు లా ద్వారా రాజని భార్గవ్కి ఇప్పించడం



జరిగింది. ఈ సందర్భంగా సంఘ బాధ్యులు మాట్లాడుతూ చదువులో మంచి ప్రతిభ కలిగి ఆర్థిక స్తోమత లేక చదవలేకపోయిన పోయిన వారు ఏ సామాజిక వర్గం వారైనా తమని సంప్రదించినచో కమ్మ సేవా సమితి వారికి సహాయం చేయటానికి ప్రయత్నం చేస్తుందని తెలియజేశారు.

## ఎన్నికల్లో బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పించండి

**- ఖమ్మం లోబీసీ భవన్ని ప్రారంభించండి...**

**- మంత్రి తుమ్మలకి వినతి పత్రం ఇచ్చిన బీసీ నేతలు**

***సత్తుపల్లి జూన్ 26 ప్రభాతవార్త :***

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 రాజకీయ రిజర్వేషన్ల అమల కు సకరించాలని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్,ఆధ్వర్యంలో రాష్ట్రప్రధాన కార్యదర్శిమోడేపల్లి కృష్ణామాచారి ఆ సంఘ నాయకులతో శ్రీనివాస్ ఖమ్మం లో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి గురువారం వినతి పత్రాన్నిఅందించారు. అనంతరం శ్రీనివాస్ పత్రికలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లో ప్రకటించిన విధంగా 42 రిజర్వేషన్లు అమలు చేయాలని తద్వార మాత్రమే బీసీ లకు నాయ్యం చేసిన వాళ్ళు అవుతారు అన్ని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ లకు తీవ్ర అన్యాయం చేసింది అని,రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నమ్మి తెలంగాణ బీసీ ప్రజానీకం కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి అధికారంలో కి తీసుకువచ్చారు అని అయన గుర్తు చేశారు. ప్రతి మండలాన్ని యూనిట్ గా



తీసుకొని 42 రిజర్వేషన్ లను అమలు చేయాలి అని శ్రీనివాస్ పేర్కొన్నారు. బీసీ రిజర్వేషనలను తేలకుండ నే హారిషరావు,కిషన్ రెడ్డి లు కంగారుపాడుతున్నారని, వాళ్ళు మేక తొల్లు కప్పుకున్న తోడేళ్ల అని ఆయన అన్నారు. ఈ కార్యాకమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య ప్రధాన కార్యదర్శి కేతనబోయిన నాగయ్య మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నలమాస సుగుణ కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మోడేపల్లి వెంకటాచారి, మండల నాయకులు ఎనుముల రాము యాదవ్, బయ్యారపు నరేంద్ర, లాయర్ చారి తదితరులు పాల్గొన్నారు..

## మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను కలిసిన ఎమ్మెల్యే...

***సత్తుపల్లి జూన్ 26 ప్రభాతవార్త :***

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని సెక్రటేరియట్లో మంత్రి లక్ష్మణ్ కుమార్ ఛాంబర్ లో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కలుసుకొని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ తో సత్తుపల్లి నియోజకవర్గంలోని పల అభివృద్ధి మరియు సమస్యలపై వారితో మాట్లాడటం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు.



## మెడికల్ షాప్ దగ్ధం నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి



**- సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని**

***బోనకల్, ప్రభాతవార్త :***

మెడికల్ షాప్ దగ్ధం నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు పోలీస్ అధికారులను కోరారు. మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో కళ్యాణపు కిరణ్ కుమార్ కు చెందిన శ్రీ వెంకట గాయత్రి మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ బుధవారం అర్ధరాత్రి దగ్ధమైంది. స్థానిక సిపిఎం నాయకులు సమాచారంతో పోతినేని సుదర్శన్ రావు, పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్ గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు మాదినేని వీరభద్రరావు, జొన్నలగడ్డ సునీత, ఏడునూతల లక్ష్మణరావు, కళ్యాణపు శ్రీనివాసరావు, తదితరులు దగ్గమైన మెడికల్ షాపును గురువారం పరిశీలించారు. మెడికల్ షాపులో కాలిపోయిన పరికరాలను, వస్తువులను వారు పరిశీలించారు. అనంతరం పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన సిపిఎం కార్యకర్త ఎర్రబోయిన నాగేశ్వరరావు హత్య కేసు సత్తుపల్లి కోర్టులో విచారణ ప్రారంభమైందన్నారు. ఈ హత్య కేసులో కళ్యాణపు కిరణ్ కుమార్ సాక్షిగా ఉన్నారని, గురువారం వాయిదా లేకపోతే కిరణ్ కుమార్ కోర్టులో సాక్ష్యం చెప్పవలసి ఉందని, ఈ క్రమంలో కిరణ్ కుమార్ కి చెందిన మెడికల్ షాపు దగ్ధం కావడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఇటువంటి సంఘటన, ఈ సమయంలో చోటు చేసుకోవటం అంటే సాక్షిని బెదిరించడమేనన్నారు. కిరణ్ కుమార్ సాక్ష్యం చెబుతాడని భయంతోనే ఎర్రబోయిన నాగేశ్వరరావు హత్య కేసులో నిందితులుగా ఉన్నవారు ఈ ఘాతుకానికి పాల్పడి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. పోలీసు ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి మెడికల్ షాప్ దగ్ధం చేసిన వారిని గుర్తించి, వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎస్సై పొదిలి వెంకన్నతో పోతినేని సుదర్శన్ రావు మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



## కోర్టులో లొంగిపోయిన అశోక్

**- హత్యలో పాలుపంచుకున్న కీలక నిందితుడు**

***భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :***

ఈ నెల 7వ తేదీన భద్రాచలం పట్టణంలోని ఏఎస్ఆర్ కాలనీకు చెందిన కణితి సతీష్ (24) హత్యలో పాలుపంచుకున్న కీలక నిందితుడు అయిన ఏ2. అశోక్ గురువారం భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి శివనాయక్ ముందు లొంగిపోయాడు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అశోక్‌ను 14 రోజుల రిమాండ్ విధిస్తూ స్థానిక ప్రత్యేక సబ్‌జైలుకు తరలించారు.

# సత్తుపల్లి వార్త

## చెత్తలో ఆర్అండ్‌బి సూచిక బోర్డు

**- పట్టించుకోని ఆర్అండ్‌బి**

***కల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త***



కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామం వద్ద ఉన్న ఆర్అండ్‌బి సూచిక బోర్డు చెత్తలో పడి నెల రోజులైనా తీసి నిలబెట్టడంతో ఆర్అండ్‌బి శాఖ నిర్లక్ష్యం వహిస్తుందని ప్రయాణీకులు, వాహనదారులు తెలుపుతున్నారు. లింగాల నుంచి కల్లూరు దూరం తెలిపే సూచిక బోర్డు గాలి దుమారంకు నేల వాలి పడిపోవడంతో నేల చూపులు చూస్తోంది. దానిని తీసి నిలబెట్టడానికి ఆర్అండ్‌బి అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. నెలరోజులైనా నిలబెట్టడానికి సమాచారం అందించిన కూడా మా దగ్గర సిబ్బంది లేదంటూ అదే విధంగా సూచిక బోర్డు నేల చూపు చూస్తోంది. దీని వలన నేల మీద పడటం వలన బోర్డు తుప్పు పట్టి పాడైపోతుంది. ఈ విషయమై ఆర్అండ్‌బి జేఈ రవిచంద్రను వివరణ కోరగా సిబ్బంది కొరతతో నిలబెట్టలేకపోతున్నామని పేర్కొన్నారు.

## సంఘ సభ్యుల అభివృద్దే లక్ష్యం

***కల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త***



సంఘ సభ్యుల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం కృషిచేస్తుందని మత్స్య సహకార సంఘం వైరా అభివృద్ధి అధికారి శివ ప్రసాద్ పేర్కొన్నారు. కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి మత్స్య సహకార సంఘం జనరల్ బాడి సమావేశంలో ఆయన గురువారం పాల్గొని మాట్లాడుతూ కుటుంబాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వివరించారు. జూన్ 30తో సొసైటి గడువు ముగియడంతో సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసి మరో సంవత్సరం పాటు గడువు పొడిగించినట్లు వివరించారు. సొసైటీ ఆధ్వర్యంలో పెద్దకోరుకొండి, చిన్నకోరుకొండి, వెన్నవల్లి, మర్లపాడు తదితర గ్రామాలలో ఉన్న తొమ్మిది చెరువులకు ప్రభుత్వానికి చెల్లించాల్సి న లీజును చెల్లించాలని సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ కార్పోరేషన్ సిబ్బంది బెనర్జి, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, చేపల సొసైటి సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటిను సుందరంగా తీర్చిదిద్దాలి

**- మంత్రి తుమ్మల**

***కల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త***



కల్లూరు మున్సిపాలిటిని సుందరంగా తీర్చిదిద్దాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం మున్సిపాలిటి కమీషనర్ సంపత్ కుమార్‌కు ఆదేశాలిచ్చారు. కల్లూరులోని ఎన్ఎస్‌పి రింగ్ రోడ్ నుంచి హిమాలయ రెస్టారెంట్ వరకు డివైడర్‌ను పొడిగించి సుందరంగా తీర్చిదిద్దాలని వివరించారు. సెంట్రల్ లైటింగ్, పారిశుద్ధ్యం, మౌలిక వసతులతో పాటు తదితర సౌకర్యాలు అన్ని మెరుగుపరచి ప్రజలకు అందుబాటులోకి మున్సిపాలిటిని తీసుకురావాలని కోరారు. కల్లూరులో జాతీయ రహదారిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మున్సిపాలిటి కమీషనర్‌తో ఐదు నిమిషాల పాటు మాట్లాడి పలు సలహాలు, సూచనలు, ఆదేశాలిచ్చారు. ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పసుమర్తి చందర్‌రావు, పోట్రు సత్యం తదితరులున్నారు.

## ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మీ డిమాండ్**

**నేలకొండపల్లి జూన్ 26 ప్రభాతవార్త :**

నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల పై ఐద్వా నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగుల ఇబ్బందులను వారు అడిగి తెలుసుకొని ఆసుపత్రి వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్ళారు. అనంతరం బెల్లం లక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం సీజనల్ లో వ్యాధులు ప్రారంభం కావడంతో ఆసుపత్రికి రోగుల తాకిడి పెరిగిందన్నారు. రోగుల అవసరాలకు తగినట్లుగా ఆసుపత్రిలో సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె చెప్పారు. ఆసుపత్రిలో బాత్రూములు అపరిశుభ్రంగా ఉండడంతో ఆసుపత్రిలో అడ్మిట్ అయిన రోగులతో పాటు ప్రతిరోజు వందలాదిగా వస్తున్న రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆమె అన్నారు. ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరుకొని స్లాబ్ పెచ్చులు ఊడిపోతుండడంతో ఆసుపత్రిలో అడ్మిట్ అయి వార్డుల్లో చికిత్సలు పొందుతున్న రోగులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రిలో అడ్మిట్ అయిన



తమకు ఆసుపత్రిలో నెలకొన్న అపరిశుభ్ర వాతావరణంతో అవస్థలు పడుతున్నామని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారని ఆమె చెప్పారు.. బాత్రూంల నుండి వస్తున్న దుర్వాసన భరించలేకపోతున్నామని ఆసుపత్రికి వచ్చిన తమకు రోగాలు తగ్గకపోగా, కొత్త రోగాలు వచ్చే ప్రమాదం ఉందని రోగులు ఆందోళన చెందుతున్నారని ఆమె అన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు స్లాబు పెచ్చులు ఊడిపోవడంతో పాటు వార్డుల్లో అక్కడక్కడ కురుస్తుండడంతో రోగులు అవస్థలు పడుతున్నారన్నారని ఆమె చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలని పరిష్కరించాలని ఆమె చెప్పారు. లేని యెడల ప్రజలందరిని సమీకరించి ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళనలు చేయనున్నట్లు ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్ష , కార్యదర్శులు బలుసు ప్రమీల, కూచిపూడి శ్రీదేవి, భూక్య జ్యోతి, ఎదవల్లి సైదమ్మ, సరోజిని, వెంకట్రావమ్మ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## మాదక ద్రవ్యాల దుర్వినియోగంతో యువత వినాశనకరంగా మారుతున్నారు

**- ఏసీపి తిరుపతిరెడ్డి**

**తిరుమలాయపాలెం, జూన్ 26(ప్రభాతవార్త) :**




గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, వాటి భారీన పడి భావి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏసీపి తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామాలలో యువతి, యువకులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి ఎంతో నష్టపోతున్నారని ఆయన గుర్తు చేశారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచానికి సామాజిక సమస్యగా పరిణమించిందన్నారు. దేశ అభివృద్ధిలో చోదక శక్తిగా నిలిచే యువత డ్రగ్స్ ఆల్కహాల్, మాదక ద్రవ్యాల మత్తులో చిక్కుకొని తమ శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల దుర్వినియోగంతో యువత వినాశనకరంగా మారుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వీటిని అరికట్టడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సీఐ సంజీవ్, తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్, అదనపు ఎస్సై రామలింగారెడ్డి, సిబ్బంది వీరస్వామి వెంకటేష్, రాజు, సర్దార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి**

**నేలకొండపల్లి, జూన్ 26 ప్రభాతవార్త :**

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సేవించటం వల్ల కలిగే అనర్ధాలను విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగించాలన్నారు. అనంతరం




అధ్యాపకులు, విద్యార్థులు కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ యన్. శ్రీనివాసరావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రమేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. నారాయణస్వామి ఇతర అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

**నేలకొండపల్లి జూన్ 26 ప్రభాతవార్త :**

మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలను నివారించాలని కోరుతూ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి నందు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుండి పిఎస్ఆర్ సెంటర్ వరకు వారు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్ మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల వలన యువత జీవితాలు నాశనం అవుతున్నాయని వాటికి




బానిస కావద్దని ఆయన చెప్పారు. మాదకద్రవ్యాలు మత్తు పదార్థవలన జరిగే నష్టాలను ఆయన వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**- నేలకొండపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి పోలంపల్లి నారాయణ**

**నేలకొండపల్లి, జూన్ 26 ప్రభాతవార్త :**



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ 26వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి పోలంపల్లి నారాయణ పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవనం నందు మహాసభల కరపత్రాలను ఆయన విడుదల చేసారు. అనంతరం స్థానిక విలేకరులతో పోలంపల్లి నారాయణ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు తమ హక్కులను కాపాడుకునేందుకు సమస్యల పరిష్కారం కొరకు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. అనేక పోరాటాలతో వెట్టి చాకిరి విముక్తి, ఉపాధి హామీ పనిని సాధించుకున్న ఘనత వ్యవసాయ కార్మిక సంఘానిదేన్నారు. జులై నాలుగున కొణిజర్లలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభ ను వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కాశబోయిన అయోధ్య, నాయకులు భూక్యా రాములు, కుంచం భిక్షం, చిర్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట 40 రోజులలో కలియదున్నాలి..

**- ఏవో రామడుగు వాణి**

**కూసుమంచి, జూన్ 26 (ప్రభాతవార్త) :**

పచ్చిరొట్ట విత్తనాలు పొలాలలో చల్లిన రైతులు 40రోజులలో భూమిలో కలియదున్నాలని కూసుమంచి వ్యవసాయాధికారిణి రామడుగు వాణి సూచించారు. గురువారం కూసుమంచి మండలంలోని నేలపట్ల గ్రామంలో పచ్చిరొట్ట చల్లిన పొలాలను రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ సుమారు 40 రోజుల దశలో జీలుగను భూమిలో కలియ దున్నడంవల్ల భూమికి కావలసిన సేంద్రియ పదార్థం, నత్రజని వంటి ముఖ్య పోషకాలు అందుతాయని తెలియజేశారు. పచ్చిరొట్ట వేసిన భూమిలో నత్రజనిని తక్కువ మోతాదులో వినియోగించాలని సూచించారు. అనంతరం నత్రజని ఎరువులు



అయినటువంటి యూరియాను అధికమవుతాదులో వాడటం వల్ల భూమిలో సారం తగ్గి చీడపీడల బాధ అధికంగా ఉంటుందని, యూరియాను సిఫారసు చేసిన మోతాదు మేరకు వినియోగించాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గట్టుసింగారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి వంశీ, రైతులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఛత్రపతి సాహు మహారాజ్ 151వ జయంతి వేడుకలు

**తిరుమలాయపాలెం, జూన్ 26(ప్రభాతవార్త):**

రిజర్వేషన్ పితామహుడు కొల్లాపూర్ మహారాజు ఛత్రపతి సాహు జి మహారాజ్ జయంతి వేడుకలను గురువారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా బి.ఎస్.పి కార్యదర్శి మట్టె నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..1902లో కొల్లాపూర్ సామ్రాజ్యంలో ఛత్రపతి సాహు జీ మహారాజ్ ,బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, కులాలు మనిషి,తెలివితేటలతో, సంబంధం లేకుండా వారి వృత్తుల ఆధారంగా కులాలను, సృష్టించి వారి శ్రమను దోచుకుంటుంటే, మనుషులలో సమానత్వం కోసం, మనువాద వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన మహాత్మ పూలే ఆశయలను ప్రేరణగా తీసుకొని,వివక్షకు గురవుతున్న ప్రజలకు విద్య,ఉద్యోగ రంగాలలో 50 శాతం రిజర్వేషన్లను తన సంస్థానంలో కల్పించి వాటిని అమలుపరిచి ప్రజలలో మనో ధైర్యం నింపిన గొప్ప మహర్షి సాహు మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే, బి.ఎస్.పి మండల నాయకులు కొమ్ము వీరబాబు, నేలమరి సురేష్ మహారాజ్, కొమ్ము వెంకటేష్, కొమ్ము వినయ్ తదితరులు పాల్గొన్నారు.

